మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manananationalistvoice.com
epaper.manananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 109 | 15 ఆదివారం,మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

## నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

### తెలంగాణ నుంచి ములుగు జిల్లాకు అవకాశం

### కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు



02

## దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

### గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్

### దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి

### అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు



గౌహతి,మార్చి14
నేషనలిస్ట్ వాయిస్

మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు.

వివరాలు 2లో

## గ్యాస్ దండిగా ఉన్న కృత్రిమ కొరత

### - మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు రామ్



హైదరాబాద్,మార్చి14నేషనలిస్ట్ వాయిస్

దేశంలో గ్యాస్ కొరత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. కొంతమంది కావాలనే కొరతను సృష్టిస్తున్నారని ఆరోపించారు. 'యుద్ధం వల్ల అనేక దేశాల్లో గ్యాస్ ధరలు పెరిగాయి. మన దేశంలో మాత్రం పెరగలేదు. మోదీ ప్రభుత్వం ఈ ధరలను నియంత్రణలో పెట్టింది. గతంలో గ్యాస్ ధర రూ.1,200 ఉంటే.. మోదీ ప్రభుత్వం రూ.900లకు తగ్గించింది. మూసీ పునరుజ్జీవానికి రూ.7వేల కోట్లు అంటున్నారు. మూసీ ప్రాజెక్టుకు భాజపా వ్యతిరేకం కాదు. అయితే, 50 మీటర్ల బఫర్ జోన్ అనేది అవసరం లేదు. గాంధీ విగ్రహం ఏర్పాటుకు 100 ఎకరాలు కావాలా? గుజరాత్‌లో ఎవరికీ నష్టం లేకుండా సబర్మతి ప్రాజెక్టు పూర్తి చేశాం' అని రామచందర్‌రావు అన్నారు.

## గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు

- కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు
- మంత్రుల బృందం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ
- కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు
- సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి
- వంట గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు
- ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకూ ప్రాధాన్యం
- రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు
- బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు
- వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి
- రాష్ట్ర మంత్రులు కేశవ్, అచ్చెన్నాయుడు, మనోహర్

విజయవాడ,మార్చి14
నేషనలిస్ట్ వాయిస్

రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మంత్రుల బృందం నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.

వివరాలు 2లో

## ఇరాన్ దాడులతో దుబాయ్ అతలాకుతలం

### - షాపింగ్ మాల్స్ మూతతో పర్యాటకం బంద్

దుబయ్,మార్చి14నేషనలిస్ట్ వాయిస్



దుబాయ్.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల కలల నగరం. పెట్టుబ డులకు, రక్షణకు, స్వేచ్ఛా జీవితానికి దుబాయ్ ప్రతీక. విమానయాన రంగానికి కీలక స్థానం. ఎప్పుడూ విదేశీ పర్యాటకులు, పెట్టుబడిదారులతో కళకళలాడే నగరం. అలాంటి మహా నగరాన్ని ఇరాన్ యుద్ధం కళా విహీనంగా మార్చింది. పశ్చిమాసియాలో యుద్ధం దుబాయ్ నగరంపై తీవ్ర ప్రభావం చూపించింది .యుద్ధం నేపథ్యంలో దుబాయ్ నగరం బోసిపోయింది.

## తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

- కమర్షియల్ సిలిండర్లలో కొంత లోటు
- సామాజిక మాధ్యామాల్లో దుష్ప్రచారం
- ఎల్పీజి డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్ సమీక్ష
- ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన



హైదరాబాద్,మార్చి14నేషనలిస్ట్ వాయిస్

తెలంగాణలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎల్పీజీ డిస్ట్రిబ్యూట్రర్స్ అసోసియేషన్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

వివరాలు 2లో

## గ్యాస్ గందరగోళం లేకుండా చూడండి

### మంత్రులకు సిఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి,మార్చి14
నేషనలిస్ట్ వాయిస్

గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఆందోళన చెందకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు మంత్రులకు దిశానిర్దేశంచేశారు. పలువురు మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులతో మాట్లాడారు.

వివరాలు 2లో

## శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతలు పూజలు

### రుద్రాభిషేకం, కుంకుమార్చనలో పాల్గొన్న గవర్నర్


### కన్నడ భక్తుల రాకతో కిటకిటలాడుతున్న క్షేత్రం

శ్రీశైలం,మార్చి14నేషనలిస్ట్ వాయిస్

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శనివారం తెల్లవారు జామున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్‌శుక్లా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఈవో ఎం.శ్రీనివాసరావు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గవర్నర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గవర్నర్ దంపతులకు దేవస్థానం అర్చకులు, పండితులు వేదాశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈవో వారికి స్వామి అమ్మ వార్ల చిత్రపటాలను అందజేశారు. శ్రీశైల క్షేత్ర విశేషాల గ్రంథాన్ని గవర్నర్‌కు ఈవో బహూకరించారు. గవర్నర్‌గా నియమితులు అయ్యాక శుక్లా శుక్రవారం శ్రీశైలం చేరుకున్నారు. వేకువ జామునే ఆయన ఆలయం చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

## పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్‌కు స్వేచ్ఛ

### నిర్బంధాన్ని రద్దు చేస్తూ హోంశాఖ ఉత్తర్వులు



న్యూఢిల్లీ,మార్చి14నేషనలిస్ట్ వాయిస్

పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్ నిర్బంధాన్ని రద్దు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ప్రకటన విడుదల చేసింది. దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన జైలు నుంచి విడుదల కానున్నారు. లద్దాఖ్ కు రాష్ట్ర హోదా డిమాండ్ చేస్తూ గతేడాది లేహ్ ప్రాంతంలో అల్లర్లు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది గాయపడ్డారు. ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ పిలుపుతోనే ఈ ఆందోళనలు జరిగాయని కేంద్రం వెల్లడించింది. ఈ క్రమంలోనే జాతీయ భద్రత చట్టం కింద అతన్ని పోలీసులు అరెస్టు చేశారు. శాంతి భద్రతలను కాపాడాలనే ఉద్దేశంతో కస్టడీలోకి తీసుకున్నట్లు హోంశాఖ ప్రకటనలో వెల్లడించింది. లద్దాఖ్‌లో శాంతికి కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించింది. ఈ క్రమంలో వాంగ్‌చుక్ నిర్బంధాన్ని తక్షణమే రద్దు చేయాలని నిర్ణయించినట్టు పేర్కొంది. అయితే, ప్రస్తుతం కొనసాగుతున్న బంద్‌లు, నిరసనల వాతావరణం శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నాయని అభిప్రాయపడింది.

# దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శించారు. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిందని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పుపట్టారు. మోదీని దూషించడం, అబద్ధాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమవుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుంద న్నారు. ఇటీవల దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశం పైనే దాడికి దిగిందన్నారు. నిరాశతో దుస్తులు చింపుకోవడం తప్ప.. వాళ్లకి మరేమీ మిగల్లేదని ఎద్దేవా చేశారు.

మొదటిపేజీ తరువాయి

# గ్యాస్ గందరగోళం లేకుండా చూడండి

ప్రస్తుత పరిస్థితిని మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రికి వివరించారు. గ్యాస్ సరఫరా అంశంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ భేటీ అవుతున్నట్లు సీఎంకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వపరంగా ఏం చేయాలో, ఎంత చేయాలో అంతా చేయాలని సీఎం సూచించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని సమస్య లేకుండా ప్రయత్నం చేయాలని ఆదేశించారు. హోటళ్లు సహా భాగస్వామ్య పక్షాలతో మాట్లాడి.. వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా చూడాలని మంత్రులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ క్యాబినెట్ సబ్ కమిటీలో మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు ఉన్నారు.

మొదటిపేజీ తరువాయి

# నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

**న్యూఢిల్లీ,మార్చి14నేషనలిస్ట్ వాయిస్**

గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని తెలంగాణ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు రూ.5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని.. దీంతో వేతనాలు పెంచాలని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవిని కోరినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 1,000 క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని.. తక్కువ వేతనాల కారణంగా సిబ్బంది కొరత ఉందని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీతక్క శనివారం కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహిళలు, బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు కార్యక్రమాన్ని చేపట్టింది. నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ములుగు జిల్లాను ఎంపిక చేయడంపై మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నిర్భయ నిధి కింద ములుగు జిల్లాకు రూ.10 కోట్లు విడుదల చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. త్వరలో రాష్ట్రంలో 15,000 అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 2,000 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, అంగన్వాడీ మౌలిక వసతుల కోసం బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించామని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పాలతో పాటు త్వరలో బ్రేక్‌ఫాస్ట్ కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షల వరకు బెనిఫిట్లు అందిస్తున్నామని.. కేంద్రం నుంచి అంగన్వాడీ వేతనాల్లో పెంపు అవసరమని మంత్రి సీతక్క వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

# గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు

శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్‌గా నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వయ శాఖల అధికారులతో పాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పీజీ రోజువారీ అవసరాలు, సరఫరా స్థితిగతులతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. రియల్ టైమ్ డేటా విశ్లేషణ ఆధారంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గౌరవ ప్రధాని నేతృత్వంలో కేంద్రం, గౌరవ సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందంతో పాటు అధికారుల బృందాలు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. వదంతులు నమ్మవద్దని కోరారు. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం కారణంగా, నౌకల రవాణాకు ఆటంకం వల్ల సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. అయితే వ్యవస్థల పునరుద్ధరణకు, బలోపేతానికి, కొత్త మార్గాల అన్వేషణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం మార్గదర్శకాలతో రాష్ట్ర స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులను తగ్గించి, గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం దేశవ్యాప్త రి÷నైరీలను ఆదేశించిందని, దీనివల్ల ఉత్పత్తి 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కుటుంబాలపై ప్రభావం పడకుండా వంట గ్యాస్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. ఆసుపత్రులు, వసతిగృహాల కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గ్యాస్ సిలిండర్లపై కేంద్రం కొన్ని పరిమితులు విధించిందని.. ప్రస్తుతానికి పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు, డబుల్ సిలిండర్లు ఉన్నవారికి 32 రోజులకు సిలిండర్ పొందేలా మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. అనవసరంగా ఆందోళనకు గురికావద్దని, కష్టాన్ని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు:విపత్కర పరిస్థితులను లాభార్జన కోసం ఉపయోగించుకోవాలనే తలంపుతో ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గౌరవ సీఎం ఆదేశాలతో ప్రత్యామ్నాయాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే హోటళ్లు, గ్యాస్ డీలర్లు తదితర అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విపత్కర కాలంలో వివిధ రకాల వినూత్న ఆప్షన్లను ముందుకు తీసుకొస్తున్నారన్నారు. ప్రజల సలహాలు, సూచనలను కూడా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 95 శాతం ఆన్‌లైన్ బుకింగ్‌లు జరుగుతున్నాయని, 88 శాతం వరకు ఓటీపీ ఆధారిత గ్యాస్ సిలిండర్ల డెలివరీలు జరుగుతున్నాయని.. ఈ శాతాన్ని పెంచాలని సంస్థలకు సూచించామన్నారు. ఆర్‌టీజీఎస్ తో పాటు కలెక్టర్ల కార్యాలయాల్లోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ వనరులను ఉపయోగించు కోవడంలో భాగంగా పైప్డ్ గ్యాస్‌పైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్ల మంత్రి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి దార్శనికతతో విజయవాడతో పాటు వివిధ నగరాల్లో విజయవంతంగా నడుస్తున్న పైప్డ్ గ్యాస్ నేడు వరంగా మారాయని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# 16 నుంచి ఎపిలో టెన్త్ పరీక్షలు

## కేంద్రాలను తనిఖీ చేసిన భూమా అఖిలప్రియ

**నంద్యాల,మార్చి14నేషనలిస్ట్ వాయిస్**

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు బోర్డు అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో ఆళ్లగడ్డ పట్టణంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో ఫ్యాన్లు, లైటింగ్ సదుపాయాలు సరిగా ఉన్నాయా, లేదా అని తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలు ఉన్న చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగు నీటి వసతిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు... గురుకుల పాఠశాల, వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ మధ్యహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం విషయంలో అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తను పరిశీలించిన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

మొదటిపేజీ తరువాయి

గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత మాత్రమే ఉందని చెప్పారు. అయినా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అవసరంగ లేకున్నా ముందస్తుగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని ఉత్తమ్ సూచించారు. కావాలని గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్పీజీ ఆయిల్ సరఫరా సంస్థలతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్..' ప్రస్తుత పరిస్థితులపై నిన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాం. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్టిబ్యూటర్ లు ఉన్నారు. 1.3 కోట్ల డోమాస్టిక్ కన్జుమర్స్ ఉన్నారు. 7.5 లక్షల కమర్షియల్ కన్జుమర్స్ ఉన్నారు. నెలకు యావరేజ్ 60 లక్షల సిలిండర్లు డొమెస్టిక్ వాడుతున్నారు. కమర్షియల్ సిలిండర్ విషయంలోనే కొరత ఏర్పడుతోంది. డొమస్టిక్ కన్జుమర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఎలాంటి కొరత లేదు. ఆందోళనతో ముందస్తుగా అవసరం లేకున్నా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. గృహ అవసర సిలిండర్లకు కొరత లేదు. కమర్షియల్ సిలిండర్లను కేంద్రం 20 శాతం సప్లై చేస్తోందన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రానికి లేఖ రాశాం. ప్రతి రోజు 2.15 లక్షల ఎల్పీజీ డొమాస్టిక్ సిలిండర్లు సప్లై చేస్తారు. నిన్న మొన్న 2.3 లక్షలు సప్లై చేశారు. కమర్షియల్ సిలిండర్లు రోజుకు 23 వేలు సప్లై చేసే వాళ్లు. కానీ ప్రస్తుతం 6200 సిలిండర్లు మాత్రమే ఇస్తున్నారు. స్కూల్స్, కాలేజెస్, సెంటర్, స్టేట్ గవర్నమెంట్ సంస్థలకు కమర్షియల్ సిలిండర్లు విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నాం. సివిల్ సప్లై భవన్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని. ఎవరైన కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించినా..బ్లాక్ మార్కెట్ చేసినా హెల్ప్ లైన్ 180042500344 కు కాల్ చేయొచ్చని' మంత్రి ఉత్తమ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.3 కోట్ల మంది యాక్టివ్ గృహ వినియోగదారులు ఉన్నారని, వారికి సరిపడా సిలిండర్లను ఆయిల్ కంపెనీలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. గతంలో రోజుకు సగటున 2.15 లక్షల సిలిండర్లు సరఫరా అయ్యేవని, ప్రస్తుత డిమాండ్‌ను బట్టి దానిని 2.3 లక్షలకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనతో వినియోగదారులు అనవసరంగా ఓవర్ బుకింగ్ చేసి సిస్టమ్‌ను ఓవర్‌లోడ్ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలు వాడే 19 కేజీల కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం తగ్గుదల ఉన్న మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన కొత్త మార్గదర్శకాల వల్ల గతంలో ఉన్న సరఫరాలో కేవలం 20 శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉందని ఆయన వివరించారు. గతంలో రోజుకు 23,000 కమర్షియల్ సిలిండర్లు సరఫరా అయ్యే చోట, ఇప్పుడు కేవలం 6,200 మాత్రమే వస్తున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గ్యాస్ పంపిణీ సక్రమంగా జరిగేలా చూడటంతో పాటు, అక్రమ నిల్వలను అరికట్టేందుకు రాష్ట్ర , జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గృహ అవసరాల సిలిండర్లు పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మొత్తానికి, సామాన్యుడి వంటింట్లో మంట ఆరిపోకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని ఆయన భరోసా ఇచ్చారు.

# మాదక ద్రవ్యాలు వినియోగిస్తే కఠిన చర్యలు

## రవాణా చేసినా చర్యలు తప్పవు

## కార్డన్ సర్చ్‌లో హెచ్చరించిన పోలీసులు

**శ్రీకాళహస్తి,మార్చి14నేషనలిస్ట్ వాయిస్**

నిషేధిత మాదక ద్రవ్యాలను వినియోగించినా, రవాణా చేసినా పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతుందని శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి హెచ్చరించారు. ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా శనివారం సబ్ డివిజన్ పోలీసులు తొట్టంబేడు మండలంలోని శివనాథపురంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పోలీస్ బృందాలతో తనిఖీలు చేపట్టారు. వేకువజామున 4 గంటల నుంచి గ్రామస్థులను బయటకు వెళ్లనివ్వకుండా పోలీసులు నిఘా పెట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 52 ద్విచక్ర వాహనాలతోపాటు 4 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినా, మత్తు పదార్థాలు విక్రయించినా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మత్తుకు బానిసై కుటుంబాలను ఆగం చేసుకోవద్దని కోరారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఓ కంట కనిపెట్టాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దొంగతనాలు జరగకుండా స్థానికులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీ చేపట్టారు. తనిఖీల్లో 46 మంది పోలీసు సిబ్బంది, 4 ఈగల్ సిబ్బంది, 7 మంది ఎస్సైలు, నలుగురు సీఐలు పాల్గొన్నారు.

# దడపుట్టిస్తున్న రోడ్డు ప్రమాదాలు

## ప్రాణాలు పోతున్నా పట్టించుకోని వాహనదారులు

## వేర్వేరు ఘటనల్లో ఏడుగురు దుర్మరణం

**హైదరాబాద్,మార్చి14నేషనలిస్ట్ వాయిస్**

వరుస రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిర్లక్ష్యం డ్రైవింగ్‌తో కొందరు ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇకపోతే అతి వేగం, నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడం ప్రాణాలకు ప్రమాదం అని అధికారులు చెబుతున్నారు. అయితే కొంతమంది డ్రైవర్లు ఇవి ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని గంటల్లో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో భారీ ప్రాణ నష్టం సంభవించింది. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రాంపూర్ వద్ద ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ కొన్న ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో తండ్రీ కొడుకులు అమృత్ గౌడ్(51), రిశివర్ధన్ గౌడ్(13) తో పాటు సాయి గౌడ్(32) ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వరంగల్ జిల్లా మామునూరు పోలీస్ స్టేషన్ సమీపంలో స్కూటీని బొలెరో వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం పిప్రి వద్ద ఆటో, స్కూటీ ఢీకొన్న ఘటనలో శ్రీనివాస్, విజయ్ అనే ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం వెలిశాల వద్ద ఆర్టీసీ బస్సును లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరు డ్రైవర్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన జరిగిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# భారత్‌కు మరో రెండు ఎల్పీజి నౌకలు

## హర్మూజ్ దాటి భారత్ వైపు రాక

## ఇరాన్ సహకారంతో సురక్షితంగా నౌకాయానం

## వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ,మార్చి14నేషనలిస్ట్ వాయిస్**

భారత్ మరో విజయం సాధించింది. గల్ఫ్ నుంచి రెండు ఇంధన నౌకలను అత్యంత సురక్షితంగా దేశానికి చేరుకునేలా చేసింది. హర్మూజ్ జలసంధికి ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా.. ఈ మార్గంలో భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు శనివారం ఉదయం సురక్షితంగా హర్మూజ్ జలసంధిని దాటాయని భారత ప్రభుత్వం వెల్లడించింది. 'శివాలిక్', 'నందాదేవి' పేరు గల నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టుల వైపు వస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్‌కుమార్ సిన్హా వెల్లడించారు. ఈ నౌకల్లో సుమారు 92 వేల టన్నుల ఎల్పీజీ ఉందని, మార్చి 16 లేదా 17వ తేదీన ఇవి భారత్‌కు చేరుకునే అవకాశం ఉందన్నారు. గల్ఫ్‌లో ఉన్న భారతీయ నౌకలు క్షేమంగానే ఉన్నాయని, వాటిలో ఉన్న భారత సిబ్బందికి ఎలాంటి సమస్యలు లేవని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. హర్మూజ్ జలసంధిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపింది. భారత నావికుల కుటుంబసభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని వెల్లడించింది. దేశంలో ఎల్పీజీ సరఫరాపై ఆందోళన వ్యక్తమవుతోన్న సమయంలో తాజా పరిణామం ఊరట కలిగించే అంశం. గృహవినియోగ సిలిండర్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అవసరం లేకున్నా చాలామంది బుకింగ్ చేస్తున్నారని తెలిపింది. బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలని రాష్ట్రాలను కోరామని, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొంది. దేశంలో గ్యాస్, ఎల్పీజీ లభ్యతపై ఆందోళనలు నెలకొన్నవేళ.. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పెట్రోలియం శాఖ అధికారులు మీడియా సమావేశంలో వెల్లడించారు. వాణిజ్య సిలిండర్లను ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో ప్రస్తుతానికి ఇబ్బందులు లేవు. అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్, బిహార్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో వాణిజ్య సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసే వారిపై దాడులు చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో గృహాలు, ఆసుపత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నాం. సిలిండర్ బుక్ అవడం లేదని చాలామంది ఫిర్యాదు చేస్తున్నారు. బుకింగ్‌కు గ్రామాల్లో 45 రోజులు, పట్టణాల్లో 25 రోజుల కనీస గడువు ఉందని పెట్రోలియం శాఖ అధికారులు పేర్కొన్నారు.

# ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం చేసే రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తప్పవు ...జిల్లా ఎస్పీ

- సునిత రెడ్డి, ఐపీఎస్ - రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

- ధాన్యం దుర్వినియోగం, అక్రమ నిల్వలపై చర్యలు తప్పవు - పెండింగ్ కేసులపై వేగవంతమైన దర్యాప్తు చేయాలి - సీఎంఆర్ పడ్డీ పెండింగ్ కేసులపై ఎస్పీ సమీక్ష

**నేషనలిస్ట్ వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**

రైతులు కష్టపడి పండించిన ధాన్యం ప్రభుత్వం రైసు మిల్లులకు అప్పగించిన తరువాత దానిపై ఏ విధమైన అక్రమాలు, నిర్లక్ష్యం లేదా దుర్వినియోగం జరిగిన తీవ్రంగా పరిగణిస్తామని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు.లి శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., జిల్లా పరిధిలోని సిఎంఆర్ పడ్డీ పెండింగ్ కేసులపై పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ పడ్డీ కేసులను వేగవంతంగా విచారించి త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ విధానాలను ఉల్లంఘిస్తూ రైతుల ధాన్యాన్ని దుర్వినియోగం చేసే రైస్ మిల్లులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబందిత పోలీసు అధికారులకు ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారిచేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దుర్వినియోగం చేయడం, నిల్వలు దాచిపెట్టడం లేదా ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇవ్వకుండా ఆలస్యం చేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని రైతులు కష్టపడి పండించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించబడిన తర్వాత దానిని దుర్వినియోగం చేయడం లేదా నిల్వలు దాచిపెట్టడం వంటి చర్యలు చాలా తీవ్రమైన నేరాలు. ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసే రైస్ మిల్లర్లపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండదు. నిబంధనలు



ఉల్లంఘించే వారికపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ సమయానికి బియ్యం అప్పగించడం రైస్ మిల్లుల బాధ్యత. నిబంధనలు ఉల్లంఘిస్తూ రైతుల ధాన్యాన్ని దుర్వినియోగం చేసే వారికి చట్టం ముందు తప్పించుకునే అవకాశం ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బీ డిఎస్పీ, బాలాజీ, వనపర్తి సీఐ, రత్నం, కొత్తకోట సీఐ, రాంబాబు, జిల్లాలోని ఎస్సైలు తదితరులు ఉన్నారు.

# అశ్వారావుపేట మండలంలో అభివృద్ధి పర్యటనలో ఎమ్మెల్యే జారె

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి 14.**

అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండలంలోని పలు గ్రామపంచాయతీలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటూ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మొదటగా రెడ్డిగూడెం గ్రామపంచాయతీలో నివసిస్తున్న కొండరెడ్డి గిరిజన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలనులి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆసుపాక, కన్నాయిగూడెం పంచాయతీల పరిధిలోని చెన్నాపురం గ్రామంలో ఇటీవల పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అదేవిధంగా నారాయణపురం, కోయరంగాపురం, గుమ్మడవల్లి, బచ్చువారిగూడెం, తిరుమలకుంట, మామిళ్లవారిగూడెం, ఊట్లపల్లి గ్రామపంచాయతీలలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల భాగంగా నిర్మించబోయే సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. అలాగే కన్నాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను పరిశీలించారు.వినాయకపురం గ్రామంలోని చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం పరిసరాల్లో నూతన ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించిన అనంతరం భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తర్వాత ఆలయ ప్రాంగణంలో మండల అధికారులతో కలిసి మండల అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా జరుగుతున్న పలు శుభకార్యాల్లో కూడా పాల్గొని ప్రజలకు ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఎమ్మార్వో రామకృష్ణ, ఎంపీడీవో అప్పారావు, ఎంపీఓ రామ కొండారెడ్డి, హౌసింగ్ ఏఈ మాధవన్, పంచాయతీరాజ్ ఏఈ అస్మిత, విద్యుత్ శాఖ ఏడి వెంకటరత్నం, పలుశాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హైబ్రిడ్ కూరగాయల విత్తనాల పంపిణీ

**ధర్మారం మార్చి 14 (నేషనలిస్ట్ వాయిస్)**

పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలోని బొమ్మారెడ్డిపల్లి గ్రామములో ఎండాకాలం కూరగాయల సాగును దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లా ఉద్యాన శాఖ వారు ఐదు రకాల కూరగాయల విత్తనాలు అనగా 3 గ్రాముల టమాటా,5 గ్రాముల మిర్చి,15 గ్రాములబెండ, 25 గ్రాముల పాలకూర,తోటకూర గింజలను 20 మంది రైతులకు పంపిణీ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ రాజకుమార్ దార ,ఉద్యాన విస్తరణ అధికారి మహేష్,రైతులు మహిపాల్ రెడ్డి,తిరుమల్ రెడ్డి,కొమ్ము కుమార్ రైతులు పాల్గొన్నారు.



# ఆర్య వైశ్య సంఘానికి అండగా ఉంటాం - ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

మేడ్చల్ జిల్లా శ్రీ వాసవి ఆర్య వైశ్య సంఘం కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

కొంపల్లి హమ్ స్టన్ కన్వెన్షన్ వేదికగా సంబరాలు

**కుత్బుల్లాపూర్, మార్చి 14(నేషనలిస్ట్ వాయిస్):**

ఆర్య వైశ్య సంఘానికి అండగా ఉంటాం అని, సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. శనివారం మేడ్చల్ జిల్లా శ్రీ వాసవి ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కొంపల్లి హమ్ స్టన్ కన్వెన్షన్ వేదికగా ఘనంగా నిర్వహించారు.అధ్యక్షుడు చిట్టిమల శ్రీనివాస్‌ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి , కోశాధికారి వెంకటేశంకార్య నిర్వాహక ఉపాధ్యక్షుడు చీల రాము, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద, బొగ్గారపు దయానంద ఎమ్మెల్సీ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ,ఉప్పల శ్రీనివాస్ గుప్త,చీకోటి ప్రవీణ్ గుప్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సంఘ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆర్య వైశ్యులు రాజకీయంగా ఎదగాలని అన్నారు.. అనంతరం తెలుగు నూతన సంవత్సర పంచాంగాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్, అయిత రాములు, మీడియా సెల్ కన్వీనర్ సుదీర్ మంకాల, లింగా కృష్ణమూర్తి, ఈశ్వర్, నాగరాజు, సురేష్ బాబు,వంశీ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సుల్తానాబాద్ మార్చి-14 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపం లో సుల్తానాబాద్ పట్టణ మండలంలోని ముస్లిం సోదరులకు శనివారం దావత్ ఇ ఇఫ్తార్ తామ్ విందును ఏర్పాటు చేసి అనంతరం ముస్లిం సోదరులకు, సోదరిమణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెల రోజులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాసం తో సమాజంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకుంటారన్నారు. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక గా నిలుస్తాయన్నారు. నెలరోజుల ఉపవాస దీక్షలో అనేక సత్ ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనాది నుండి సుల్తానాబాద్ పట్టణంలో ముస్లిం సోదరులు కుల మతాలకు అతీతంగా సోదర భావంతో మెలుగుతారని అభినందించారు.అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేను స్థానిక ముస్లిం మతపెద్దలు, కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధా కృష్ణ,మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, దాన్నాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్, ఐల రమేష్, ఎండి రఫీక్, కౌన్సిలర్లు, వార్డు కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్, గాజుల రాజ మల్లయ్య,బాకం సాయికుమార్, ఊట్ల వరప్రదీప్ చింతల రాజు, టికే ప్రభాకర్, గాదాసు మంజుల రవీందర్, మాజీ కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదర సోదరీమణులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..







# బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడి సిబ్బంది సమస్యలపై సమీక్ష చేయాలని స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు

**మెదక్ జిల్లా నేషనలిస్ట్ వాయిస్ మార్చి14**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీ లకు నెలకు 18000 వేతనం పెంచాలని, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐసిడిఎస్ కు సరిపడా నిధులు కేటాయించాలనీ, ఎన్ఇపి చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ, 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలనీ, ఫ్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలనీ మార్చి 16 నుండి ఒక పూట బడిని నిర్ణయించాలనీ, టీచర్స్, హెల్పర్స్ ఇద్దరికి ఒకేసారి మే నెలంతా సెలవులు ఎలాంటి ఆటంకాలు లేకుండా అమలు చేయాలని కోరుతూ నర్సాపూర్ నియోజక వర్గ శాసన సభ్యులు సునీత లక్ష్మ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ గత 50 సంవల నుండి పేద ప్రజలకు సేవలందిస్తున్నారు. వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే అత్యధికులు ఉన్నారని, నేటికీ వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదురకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు . సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అంగన్వాడీల టీచర్స్, హెల్పర్లకు రూ.18,000/-ల వేతనం పెంచుతామని, పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారనీ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా, ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిన, నేటికి వేతనాలు పెంచలేదాన్నారు . 24 రోజుల సమ్మె వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మిని టీచర్స్ ఎరియర్స్, పిఆర్సి ఎరియర్స్ తదితర డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండటం వల్ల అంగన్వాడీ ఉద్యోగులు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఖాళీ పోస్టుల భర్తీ తదితర ఇంకా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి వీటన్నింటినీ పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు పెంచాలని ఆయన కోరారు . పై అంశాలతో పాటు ఐసిడిఎస్ను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎస్ఈపి-2020 చట్టాన్ని కూడా వ్యతిరేకిస్తూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తీర్మానం చేయాలని, రాష్ట్రంలో తెచ్చిన 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలని, ప్రీ ప్రైమరీ పిఎంశ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించడం ద్వారా ఐసిడిఎస్ రక్షణతో పాటు అంగన్వాడీ టీచర్స్, హెల్ఫర్స్కు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# మా ఊళ్లో మా రాజ్యం కోసం మరో పోరాటం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి 14.**

శ్రీ చందా లింగయ్య దొర మాజీ శాసనసభ్యులు మరియు మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు ఆల్ ఇండియా ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ జాతీయ అధ్యక్షులు ఆదివాసీలకు పిలుపుభారతదేశంలో ఉన్న ఆదివాసి రాజ్యాంగ చట్టాలు 5 వ రాజ్యాంగం ఆదివాసి ప్రాంతాలలో ఉన్న అనేక ఆదివాసి చట్టాలు నేటి ప్రభుత్వాలు తొలగించాలని కుట్రలో ఉన్నారుఆదివాసి ప్రాంతాలలోని ఆదివాసి వనరులు ఇసుక బొగ్గు ఇనుపరాయి బాక్సైట్ మినరల్స్ భూమి నీరు అటవీ సంపదలను మొదలగు వాటిని గిరిజనేతరులు (నాన్ ట్రైబల్స్ ) ప్రభుత్వాల అండదండలతో దోచుకొనుచున్నారువలసవాదులు ఆదివాసి ప్రాంతాలలో ఆదివాసి చట్టాలను తొలగించాలని ప్రయత్నాలు చేస్తున్నారు జాతీయస్థాయిలో ఆల్ ఇండియా ఆదివాసీ కన్స్టిట్యూషనల్ రైట్స్ ప్రొటెక్షన్ (జేఏసీ ) సమితి (జాతీయ ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమన్వయ సమితి) ద్వారా దేశవ్యాప్తంగా 5 వ రాజ్యాంగం ఆదివాసి రాజ్యాంగ హక్కులు కాపాడుటకు శ్రీ చందా లింగయ్య దొర జాతి అధ్యక్షులు నాయకత్వంలో విశాఖ నుండి డిసెంబర్ నెల 15 తారీకు నుండి ప్రారంభం జరిగినది ఆంధ్రప్రదేశ్ నుండి మొదలైన ఆదివాసి రాజ్యాంగ హక్కుల పోరాటం ది.12- 03- 2026 న .ఏపీ గవర్నర్ తో ఆదివాసిల బృందం శ్రీ చందా లింగయ్య దొర నాయకత్వంలో కలిసి ఆదివాసీల హక్కులు ఆదివాసీల అభివృద్ధి చేపట్టి రక్షించుటకు గౌరవ గవర్నర్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో ఒక ప్రత్యేక (సెల్ సేల్) విభాగం ఏర్పాటు చేసి గవర్నర్ పర్యవేక్షణలో నడిపించి ఆదివాసీలను రక్షించాలని కోరడమైనదిజాతీయ ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ద్వారా ఒక మెమోరాండం యువనైనదిఅదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా అతి త్వరలో రాష్ట్ర గవర్నర్ ని కలిసి ఆదివాసి రాజ్యాంగ హక్కులు కాపాడాలని ఆదివాసి వనరుల దోపిడిని అరికట్టి వాటి ద్వారా వచ్చే ఆదాయ సొమ్ముతో ఆదివాసి ప్రాంతాలు అభివృద్ధి పరచాలని మెమోరాండం ఇచ్చుటకు సిద్ధంగా ఉన్నాముఆదివాసి ప్రాంతాలలో మా ఊర్లో మా రాజ్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ ను తీసుకొని రావాలని శ్రీ చందా లింగయ్య దొర ఆదివాసీలకు పిలుపునిచ్చారు ఆదివాసి సంఘాలులిఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఆదివాసి పెద్దలు మేధావులు న్యాయవాదులు విద్యార్థి యువజన సంఘాలు మహిళ కార్షిన్ కార్మిక సంఘాలు ఏకమై ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరడమైనదిశ్రీ చందా లింగయ్య దొర మా మా ఫిల్ ఎక్స్ ఎమ్మెల్యే.జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులుజాతీయ ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు



# సంపాదకీయం

## అసెంబ్లీలో ప్రధాన సమస్యలు అజెండా కావాలి !

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించాలి. ప్రజల కోణంలో సమస్యలపై చర్చలు జరగాలి. అంతే తప్ప అధికార, విపక్షాల మాటల యుద్ధానికి అసెంబ్లీ వేదిక కారాదు. తెలంగాణ ఏర్పాడి 12 ఏళ్లు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నాయకులు బాగుపడుతున్నారే తప్ప ప్రజలు బాగు పడడం లేదు. జీతాలకు డబ్బులు లేవు. ఉన్న డబ్బులు మిత్తీలకు సరిపోవడం లేదు. ట్రిలియన్ ఎకానమీ మాటలు మాట్లాడే ముందు, అప్పులను కంట్రోల్ చేయడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉయిత పథకాలపై సమీక్షించడం అవసరం. ఖమ్మం జిల్లా వెలుగమట్లలో అన్యాయంగా పేదల ఇళ్ళు కూల్చి వారిని రోడ్డున పడేశారు. దానికి సమాధానం చెప్పాలి. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇంతటి ఘోరం జరగడం దుర్మార్గం కాకపోతే మరోటి కాదు. అందులో కేవలం ఓ 300 పైచిలుకు మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఇల్లున్న వారందరినీ కూర్చుండబెట్టి చర్చిస్తే సమస్య వచ్చేది కాదు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. ఇకపోతే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా మూసీ ప్రక్షాళన ముందుకు వచ్చింది. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే. అక్రమాలను తొలగించాల్సిందే. హైదరాబాద్‌కు విముక్తి కలగించాల్సిందే. దీనిపై పారదర్శకత ముఖ్యం. గతంలో కాళేశ్వరం నిర్మించిన కెసిఆర్ ఎలాంటి పారదర్శక లేకుండా నిర్మాణం చేయడం వల్ల లక్షకోట్లు గోదాట్లో పోసినట్లు అయ్యింది. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నులను ఇలా దుబారా చేయడం క్షమించరాని నేరం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన కూడా అలా కాకూడదు. అందువల్ల దీనిప అఖిలపక్షంతో పాటు, పర్యావరణవేత్తలతో కమిటీలు వేసి చర్చించాలి. అలాగేఅసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలి. నిర్మోహ మాటంగా ఎలా ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లాలనుకుంటున్నారో అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియ చేయాలి. లండన్, దక్షిణ కొరియా, పారిస్, సింగపూర్, దుబాయ్, జపాన్ ఇలా అనేక రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో మూసీ నదీ పరీవాహకం ప్రక్షాళనతో పాటు భారీ ఎత్తున ఆకాశహర్మ్యాల మధ్య వెలుగులు విరజిమ్మితే అంతకంటే కావాల్సిందేముంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యమో ఆలోచించాలి. మూసీలో ఉన్న శ్మశాన వాటికలు, పక్కను ఉన్న ప్రార్థనా మందిరాలు తొలగంచకుండా ముందుకు సాగడం కష్టం.బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు 200 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్న నదికి రెండువైపులా హోటళ్లు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు, రాత్రి మార్కెట్లతో జిగేల్ మనిపించేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఇచ్చిన మూసీ సుందరీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూస్తే అద్భుతంగా ఉంది. కొత్త చరిత్రను లిఖించేందుకు పరీవాహకంలోని నిరుపేదలంతా తమ ఇండ్లు త్యాగం చేయాలని పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ నివిస్తున్న పేదలు కావచ్చు, ఆక్రమణదారులు కావచ్చు వారిని తరిలిస్తే ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలి. భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితుల గోడు పట్టించుకోవాలి. ప్రాజెక్టు సమగ్రంగా ముందుకు సాగేందుకు పర్యావరణవేత్తలు, మేధావుల సలహాలు తీసుకుని సాగాలి.పెట్టుబడులు రాబట్టి నైట్ మార్కెట్‌తో మూసీ పరీవాహకాన్ని రియల్ వ్యాపారంతో కూడిన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న ఆరోపణలపై గట్టిగా సమాధానం ఇవ్వాలి. జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మూసీ సుందరీకరణకు నది రెండువైపులా బఫర్‌జోన్ వరకు కూల్చివేసే ఇండ్లు, నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముందుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వారికి కొత్తగా ఇళ్లు కట్టి ఇవ్వాలి. మూసీ ప్రాజెక్టుకు మొత్తంగా 3 వేలకు పైగా ఎకరాలు సేకరించి, 10,017 ఇండ్లే కూల్చివేయనున్నట్టు ప్రభుత్వం 2025, డిసెంబర్‌లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేసీఆర్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఏటా ఐదు టీఎంసీల గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించాలనే ప్రణాళిక వేసింది. కాంగ్రెస్ మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీలు తరలించి అందు లో 15 టీఎంసీలను నగర తాగునీటి కోసం, మిగిలిన ఐదు టీఎంసీలు మూసీ ప్రక్షాళనకు మళ్లిస్తామని చెప్పింది. ఆ మేరకు టెండర్లు పూర్తి చేసి పనులు కూడా అప్పగించింది. కానీ అది అమల్లోకి రాలేదు. సరికదా కాళేశ్వరంతో భారీగా దోపిడీ ప్రాజెక్ట్ తెరముందుకు వచ్చింది. ఇప్పుడది గుదిబండగా మారింది. మూసీ సుందరీకరణ పేరిట సర్కార్ బఫర్ జోన్‌ను కూడా చెరపట్టేందుకు సిద్ధమైందని పీపీటీలో తేలింది. మూసీ బఫర్ జోన్ పరిధిలోనే మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ ఉన్నదనీ, ఈ భవనమే అక్రమమని, దాన్ని ఖాళీ చేయాలని సర్కార్ చెప్తున్నది. అదే బఫర్ జోన్‌లో భారీ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించింది. మూసీ మధ్యలోనే గాంధీ సరోవర్ పేరిట అతిపెద్ద టవర్, ఇతర భవనాలు కట్టనున్నట్టు పీపీటీ ద్వారా స్పష్టమైంది. ప్రాజెక్టు విషయంలో మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు వర్తించిన బఫర్ జోన్ నిబంధనలు, రివర్ బెడ్‌లోనే కడుతున్న భారీ నిర్మాణాలకు, పక్కనే ఉండే భారీ రాట్నం, 20 అంతస్తుల్లో నిర్మించే భవనాలకు వర్తించవా? అని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. అలాగే నార్సింగ్‌లో కడుతున్న బహుళ అంతస్తు మూసీలోనే ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళనలు చేశారు. కవిత ఇక్కడ ధర్నా కూడా చేపట్టారు. ఇవన్నీ కూడా చర్చించాల్సిన అంశాలు. ప్రభుత్వం దాపరికం లేకుండా అన్ని విషయాలు అసెంబ్లీ ముందు పెట్టాలి. సమగ్రంగా చర్చించాలి. వీటికి సమాధానం కూడా చెప్పాలి.


# రైతు ప్రజా సంఘాల నిరాహార దీక్షకు హుజూరాబాద్ బీసీ జేఏసీ మద్దతు

### రైతు భరోసా, రుణమాఫీ హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

### హుజూరాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద ముచ్చ సమ్మిరెడ్డి దీక్షకు సంఘీభావం

**హుజూరాబాద్, మార్చి 14 నేషనలిస్ట్ వాయిస్**

హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద రైతు ప్రజా సంఘాల కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నాయకుడు ముచ్చ సమ్మిరెడ్డి చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు హుజూరాబాద్ బీసీ జేఏసీ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న శనివారం దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులకు ప్రతి ఏటా వానాకాలం, యాసంగి పంటలకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులు మంజూరు చేయాల్సి ఉండగా, గత ఐదు పంటలకు గాను కేవలం రెండు సార్లు మాత్రమే నిధులు ఇవ్వడం ప్రభుత్వ దమననీతికి నిదర్శనమని ధ్వజమెత్తారు. బీసీ జేఏసీ నేతల ప్రధాన డిమాండ్లు:. అర్హులైన రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీని తక్షణమే పూర్తిస్థాయిలో అమలు చేయాలి.. సన్న వరి ధాన్యం పండించిన ప్రతి రైతుకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీని వెంటనే అందించాలి.. రైతు భరోసా నిధులను ఎలాంటి జాప్యం లేకుండా రైతుల ఖాతాల్లో జమ చేయాలి.దేశానికి వెన్నెముక అయిన రైతును నిర్లక్ష్యం చేయడం తగదని, ప్రభుత్వం తన మొండివైఖరిని వీడాలని వారు హితవు పలికారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతు ప్రజా సంఘాల కార్యాచరణ సమితి భవిష్యత్తులో చేపట్టే ఎలాంటి ఆందోళన కార్యక్రమాలకైనా బీసీ జేఏసీ పక్షాన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ



సందర్భంగా వారు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రైతు ప్రజా సంఘాల జాతీయ నాయకులు పోలాడి రామారావు, మర్రి వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు గూడూరి స్వామి రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు ఎడవల్లి కొండల్ రెడ్డి, బండి అయిలయ్య, కంకణాల సరోజన, కాశిరెడ్డి మహేందర్ రెడ్డి, గోలి సరోజన, పుర్రె మల్లయ్య, చెవుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో ముచ్చటించిన ప్రభుత్వ విప్/సకాలంలో నిరందించారని రైతుల సంతోషం

**నేషనలిస్ట్ వాయిస్‌రుద్రంగి**

సకాలంలో ఎల్లంపల్లి నీరు అందించి తమ పంటపొలాలను అందుకున్నందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో ముచ్చటించారు.ఎల్లంపల్లి నీరు రుద్రంగి కిచేరిన సందర్భంగా శ్రీ గండి వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి గోదావరి జలాలకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నాగరం చెరువు ను కాలువను బైక్ పై తిరుగుతూ ప్రభుత్వ విప్ పరిశీలించారు. కాలువ దగ్గర ఉన్నా రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ సకాలంలో నిరందించారని కృతజ్ఞతలు తెలిపారు.అనంతరంప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...ఫిబ్రవరి నెలలోనే ఎల్లంపల్లి నీళ్లు ఇవ్వడానికి ఎంతగానో కృషి చేశామని పంప్ హౌజ్ మరమ్మతుల వల్ల సాంకేతిక లోపం వల్ల నీళ్లు రావడం ఆలస్యం అయిందని అన్నారు.జర్మనీ నుండి పరికరాలు తెప్పించి మరమ్మతులు చేసి నీళ్లను తీసుకువరవడం జరిగిందని అన్నారు. అధికారుల కృషి కూడా ఎంతగానో ఉన్నదని అన్నారు.వైఎస్సార్ హయాంలోనే ఎత్తిపోతల పథకం ద్వారా రుద్రంగి కి గోదావరి నీళ్లు తేవలన్న దృఢ నిచ్చాయంతో పని చేసానని అన్నారు.తను ఎంపిపిగా ఉన్నప్పుడే నాగరం చెరువు పనులు అభివృద్ధి చేసానని గుర్తు చేశారు. రైతుల కోసం నిరంతరం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఆనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ రైతులకు వ్యవసాయానికి మేలు చేసే పథకాలు ప్రాజెక్టులు చేపట్టడాని మళ్ళీ ఇప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపుతో రైతులకు వ్యవసాయానికి ఉపయోగ పడే



సంక్షేమ పథకాలుప్రాజెక్టులు ప్రవేశపెడుతూ రైతులకు అండగా నిలుస్తున్నామని అన్నారు.రైతులు అధైర్య పడవద్దని వ్యవసాయానికి సరిపడా నీరు అందిస్తామని పంప్ హౌజ్ ద్వారా మంగళవారం వరకు రుద్రంగి కి నీళ్లు అందిస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో,సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి,అధికారులు, వార్డు మెంబర్లు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు

**నంగునూర్ నేషనలిస్ట్ వాయిస్,,**

నంగునూరు మండలంలోని నర్మేట గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, చిక్కుడుకాయ, టమాట పప్పు, రసం, పెరుగు లను పరిశీలించారు. టమాట పప్పు నాణ్యత మెరుగుపరచాలని కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వండిన ప్రతి వంటకం రుచికరంగా ఉండి విద్యార్థులకు కడుపునిండా తినే విధంగా ఆహారం వండాలని ఎస్ఓ కు సూచించారు. రోజు విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు అందించాలని భోజనం వసతి చదువు విషయంలో రాజి పడవద్దని విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా చూసుకోవాలని ఎస్ ఓ ను ఆదేశించారు.



## శ్రీరామనవమి ఏర్పాట్లకు సి ఎస్ ఆర్ సంస్థల సహకారం అవసరం జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి 14.**

భద్రాచలంలో ఈ నెల 27న నిర్వహించనున్న శ్రీరామ నవమి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్సార్ ) సంస్థల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.శనివారం ఐ డి ఓ సి కార్యాలయంలో వివిధ సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీసీ, నావా లిమిటెడ్, కేటీపీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సింగరేణి, టీజీ గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు గతంలో అందించిన సహకారం, ఈ సంవత్సరం అందించనున్న సహాయంపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాచలంలో జరిగే శ్రీరామ నవమి వేడుకలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు, అన్నదానం, వసతి, పారిశుధ్యం వంటి అవసరమైన సౌకర్యాలు మెరుగ్గా కల్పించేందుకు సి ఎస్ ఆర్ సంస్థలు తమవంతు సహకారం అందించాలని కోరారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈఓతో సంప్రదించి అవసరమైన ఏర్పాట్ల వివరాలను సేకరించాలని ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ) సంజీవరావును ఆదేశించారు. ఆ అవసరాల మేరకు సి ఎస్ ఆర్ సంస్థల సహకారాన్ని సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, వివిధ సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## రుద్రంగిలో ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

### పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మార్వో శ్రీలత

**నేషనలిస్ట్ వాయిస్‌రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో శనివారం పదవ తరగతి వార్షిక పరీక్షలు అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.మొదటి రోజు 199 మందికి 198 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.ఈ సందర్భంగాస్థానిక తహశీల్దార్ పుష్పలత,ఎంఈవో రామకృష్ణపరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో విద్యార్థులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే,విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్షలురాయాలని సూచించారు.పరీక్షా కేంద్రంలో తాగునీరు,వెలుతురు వంటి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.......





## పాతబస్తీలో యువకుడి అదృశ్యం విషాదాంతం పాడుబడ్డ బావిలో కుళ్లిన స్థితిలో శవం స్వాధీనం

**హైదరాబాద్,మార్చి14నేషనలిస్ట్ వాయిస్**

పాతబస్తీలో కలకలం రేపిన యువకుడి అదృశ్యం విషాదాంతమైంది. పది రోజులుగా ఆచూకీ లేని యువకుడు ఓ పాడుబడిన బావిలో శవమై తేలడంతో స్థానికంగా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. నగరంలో పెరుగుతున్న నేరాలు, అనుమానాస్పద మరణాల నేపథ్యంలో ఈ ఘటన పోలీసులకు సవాలుగా మారింది. హైదరాబాద్‌లోని ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో గౌతమ్ కుమార్ (20) అనే యువకుడు గత కొన్ని రోజులుగా కనిపించకుండా పోయాడు. మార్చి 4వ తేదీన ఇంటి నుంచి వెళ్లిన గౌతమ్ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించలేదు. అయితే.. మార్చి 13వ తేదీ రాత్రి రాజన్న బావి సమీపంలోని 'పులమ్మ బావి' నుంచి తీవ్రమైన దుర్వాసన వస్తుండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

# పాలమూరు విశ్వవిద్యాలయంలో ఈనెల 17,18 తేదీలలో జరిగే రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ ను విజయవంతం చేయండి

- రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో శాతవాహన విశ్వవిద్యాలయానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మెయిన్ గేట్ ముందు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్‌లి మాట్లాడుతూ ఈనెల 17, 18 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు యూనివర్సిటీలో రెండు రోజులపాటు జరిగే రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ లో విశ్వవిద్యాలయ సమస్యల పైన చర్చలు జరుగుతాయని వాటి అభివృద్ధి కొరకు కార్యచరణను సిద్ధం చేసే విధంగా ఈ మహాసభలు ఉపయోగపడతాయని వారు తెలియజేశారు. అదేవిధంగా బహిరంగ సభకు ప్రముఖ గాయకుడు గోరేటి వెంకన్న హాజరవుతారు మరియు ఎస్ఎఫ్ఐ జాతీయ నాయకత్వం హాజరు కాబోతుందని వారు అన్నారు. కావున రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీలలో చదువుకునే విద్యార్థిని ,విద్యార్థులు వందలాదిగా ఈ సమావేశంలో పాల్గొనబోతున్నారు. ముఖ్యంగా శాతవాహన విశ్వవిద్యాలయంలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మరియు ముఖ్యంగా శాతవాహన విశ్వవిద్యాలయానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేసే విధంగా బడ్జెట్ ఉండాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్ కేవలం పత్రాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు వారి సంక్షేమానికి ఉపయోగపడే విధంగా కేటాయింపులు జరగాలని దానికోసం మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ కు కరీంనగర్ జిల్లా నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విజయవంతంలో భాగస్వాములు అవుతున్నామని వారు తెలియజేశారు ఈ మహాసభలు స్ఫూర్తితో రాబోయే రోజుల్లో విశ్వవిద్యాలయ అభివృద్ధి కొరకు పాటుపడతామని వారు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో లిఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ నాయకులు శివ, మహేందర్, కళ్యాణ్, పవన్, సాయి , ఆకాష్,రాకేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# మాన్ ఫోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు ముఖ్య అతిథిగా హాజరైన బైండ్ల కుమార్

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్:**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని మాన్ ఫోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా సీనియర్ నాయకులు, సెంట్రల్ టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బైండ్ల కుమార్ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తున్నారని, మహిళలు అభివృద్ధి చెందినప్పుడే ఈ సమాజం బాగుంటుందని ఆయన అన్నారు, మహిళల అభివృద్ధి కోసం ఎం ఎస్ ఐ సంస్థ కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలోఎం.ఎస్.ఐ సంస్థ ప్రతినిధులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# పటేల్ గూడ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**అమీన్పూర్ / నేషనలిస్ట్ వాయిస్:**

బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్ గూడ బీహెచ్ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అల్లా కృపతో ప్రపంచంలో శాంతి నెలకొని.. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు ఇక్బాల్, శ్రీకాంత్, యునుస్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.






# పకడ్బందీగా పదో తరగతి పరీక్షల నిర్వహణ

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా సాగేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. శనివారం మొదటిరోజు కరీంనగర్లో ఓల్డ్ హై స్కూల్, ధన్గర్ వాడి పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల సరళిని పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్రశాలలు మరుగుదొడ్లు తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కమిషనర్ తనిఖీ..**

సాయి కృష్ణ థియేటర్ సమీపంలో ఎస్సార్ డిజె స్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా నిర్వహణ తీరు తెన్నులను పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు తగిన సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించాలని ఎక్కడా ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వసతులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని సూచించారు.





# దోపిడి రహిత సమాజం కోసం పరితపించిన వ్యక్తి కారల్ మార్క్స్

ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచి ఆయన రచనలు.

సిపిఐ సీనియర్ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి.

కారల్ మార్క్స్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన చాడ

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**




ధనిక, పేద అనే తేడా లేని దోపిడి రహిత సమాజం కోసం తన జీవితమంతా పరితపించిన వ్యక్తి కారల్ మార్క్స్,ప్రపంచ వ్యాపితంగా శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మిక వర్గానికి దిక్సూచిలాగా ఆయన రచించినలు ఉన్నాయని సిపిఐ సీనియర్ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి కొనియాడారు. శనివారం సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద కారల్ మార్క్స్ 143వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ తన జీవితం మొత్తం ప్రజల సంతోషానికి అంకితం చేసిన గొప్ప దార్శనికుడు కారల్ మార్క్స్ అని గుర్తు చేశారు.సమాజ పోకడలను అధ్యయనం చేసి 1847లోనే కమ్యూనిస్టు ప్రణాళికను రాసి కార్మిక వర్గానికి వెలుగు బాటలు వేసాడని అన్నారు. సమాజంలోని సంపద ఫలాలు సమానంగా అందరికీ దక్కాలని, శ్రమ దోపిడి లేని, వర్గ రహిత సమాజం కోసం క్రుషి చేశాడని అన్నారు. ప్రపంచ మానవాళి చరిత్రను మలుపు తిప్పిన మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్ అన్నారు. ప్రపంచంలో నేటికి మార్క్స్ సిద్ధాంతాన్ని విమర్శించలేరని, విమర్శించడమంటే సూర్యునిపై ఉమ్మినట్లుగా ఉంటుందని అన్నారు. మార్క్సిజం అజేయమైందని, ప్రతి ఒక్కరు ఆచరించి సమసమాజ స్థాపన కోసం ప్రజలంతా ఒక్కటి కావాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,అందె స్వామి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, చిగురు మామిడి,తిమ్మాపూర్, శంకరపట్నం, మానకొండూర్,మండలాలకు కార్యదర్శులు నాగెల్లి లక్ష్మారెడ్డి,బోయిని తిరుపతి,పిట్టల సమ్మయ్య,బండ రాజిరెడ్డి,జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు గూడెం లక్ష్మి, టేకుమల్ల సమ్మయ్య,న్యాలపట్ల రాజు, కటిక రెడ్డి బుచన్న,బీర్ల పద్మ, కొట్టే అంజలి,నాయకులు కూన రవి,బాకం ఆంజనేయులు,నగునూరి రమేష్,భారతి,ఆవునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 14**

శనివారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డుల ముస్లిం కుటుంబాలకి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న తోఫా కిట్ల పంపకం శనివారం వరంగల్ క్రాస్ రోడ్ లోని మసీద్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథి గా రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ పోకబత్తిన అనిత , వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ పాల్గొని మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ముస్లిం కుటుంబలకి ప్రభుత్వం తరుపున తోఫా కిట్లు అందించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. అలానే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి దివంగత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ముస్లిం మైనారిటీ లకు రిజర్వేషన్ కల్పించిన విషయం ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఏ పథకం అమలు చేయాలి అన్న అది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లనే అవుతుంది అని, రాబోయే రోజుల్లో ముస్లిం మైనారిటీ కి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి వక్క హామీ నేరవేరుస్తారు మన శ్రీనన్న అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కౌన్సిలర్ లు వెంపటి ఉమా, బానోత్ దివ్య,బుర్ర మహేష్, కడవ నవీన్, బానోత్ ప్రసాద్, రాజ్యాంగ పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ,పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, నూకల రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేషి రెడ్డి వెంపటి సురేష్, వెంపటి రవి,ఎండ్ హుస్సేన్,బానోత్ కిషోర్, హరి, రంజిత్ నాయక్ ముస్లిం సోదర సోదరిమణులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.






# ఇంటి నుండి కొండగట్టు దాకా పాదయాత్ర చేసిన చేసిన బిజెపి బూత్ అధ్యక్షులు చిందం అంజి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ శనివారం రోజున తలపెట్టిన అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం శ్రీ మహాశక్తి దేవాలయానికి బిజెపి శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. శ్రీ మహాశక్తి దేవాలయం నుండి ప్రారంభమైన ఈ మహా పాదయాత్ర కొండగట్టు దాకా కొనసాగింది. అయితే కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ ఆలుగునూరు పరిధిలోని (శ్రీ వెంకటేశ్వర కాలనీ) 133 పోలింగ్ బూత్ అధ్యక్షులు చిందం అంజి శనివారం రోజున జరిగిన అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం ఇంటి నుంచే పాదయాత్ర మొదలుపెట్టారు. అలుగునూరుకు శివారులో ఎల్ఎండి కాలనీకి సమీపంలో నివసించే చిందం అంజి ఉదయాన్నే స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకొని అక్కడినుండి పాదయాత్రగా శ్రీ మహాశక్తి దేవాలయానికి వచ్చారు. తదనంతరం మహాశక్తి దేవాలయం నుండి ప్రారంభమైన యాత్రలో పాల్గొని కొండగట్టు దాకా పాదయాత్ర చేసి అంజన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు చిందం అంజి మాట్లాడుతూ కరీంనగర్ మేయర్ పీఠం బిజెపి కైవసం చేసుకుంటే పాదయాత్రతో వచ్చి ఆంజనేయ స్వామి మొక్కు తీర్చుకుంటానని ప్రకటించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అడుగులో అడుగు వేయాలనే ఉద్దేశంతో ఇంటి నుంచే పాదయాత్ర మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు.





# కాల్వ శ్రీరాంపూర్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న గోపగోని సారయ్య గౌడ్

**పెద్దపల్లి జిల్లా, మార్చి 13 (నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి):**

మండలంలోని కాల్వ శ్రీరాంపూర్ గ్రామ మసీదు ఆవరణలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు గోపగోని సారయ్య గౌడ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని అన్నారు. పరస్పర ప్రేమ, సోదరభావం, సహనం వంటి విలువలను పెంపొందించే ఈ పర్వదినం సమాజానికి ఐక్యతను చాటుతుందని తెలిపారు. భారతదేశం అనేక మతాలు, సంస్కృతులు కలసి జీవిస్తున్న గొప్ప దేశమని, ఇక్కడ హిందూముస్లిం సోదరులు అన్నదమ్ముల్లా కలిసి సౌహార్దంతో జీవించడం మన సంప్రదాయమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రంజాన్ సందర్భంగా ప్రతి సంవత్సరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనావేన సదయ్య, సర్పంచ్ బంగారు రమేష్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, ఉపసర్పంచ్ గోలి సుధాకర్, పెగడపల్లి సర్పంచ్ ఆరెల్లి రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు, ఇదిలాపూర్ ఉపసర్పంచ్ హరీష్, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, ఓరుగంటి కొమురయ్య గౌడ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి మునీర్, మాజీ ఎంపిటిసిలు రావి సదానందం, కాల్వ శ్రీరాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లంల దేవేందర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్, ఎండి గొర్మీయా, పింగిలి గంగాల





# అంగన్ వాడి చిన్నారులకు చేయూతనిచ్చిన దిద్యాల నరేష్

## విద్యార్థులకు వంట సామాగ్రి అందజేసిన పంచాయతీ సభ్యుడు నరేష్

**శంషాబాద్. మార్చ్ 13. నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా గ్రామపంచాయతీ నాల్గవ వార్డు సభ్యుడు దిద్యాల నరేష్ అంగన్ వాడి విద్యార్థులకు చేయూతనిచ్చారు. చిన్నారి విద్యార్థులకు వంట ఉండడానికి వీలుగా కుక్కర్లను తన సొంత డబ్బులతో ఖరీదు చేసి అందజేశారు. చిన్నారి బాలబాలికలకు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని ఈ సందర్భంగా ఆయన అంగన్వాడి టీచర్లకు సూచించారు. చిన్నారి బాలబాలికలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తే శారీరకంగా మానసికంగా వారి ఎదుగుదలకు ఉపయోగపడుతుందని తెలిపారు. చిన్నారి బాలబాలికలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని దిద్యాల నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్. పెద్ద తూప్రా సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్. ఉప సర్పంచ్ దిద్యాల శేఖర్. పంచాయతీ సభ్యులు బుద్ధం స్రవంతి శివకుమార్. దిద్యాల రాజు. నల్లోల్ల చెన్నకేశవ. నల్లోల్ల అశోక్ . గ్రామ ప్రముఖులు అంకం కుమార్ యాదవ్ దిద్యాల గౌతం , దిద్యాల నరసింహ. దిద్యాల శశికాంత్. కేతావత్ గోపాల్, కట్కూరి సురేష్. మైల కుమార్. కేతావత్ అరవింద్. బొగ్గుల ప్రకాష్. అంకం రాఘవేంద్ర. కేతావత్ లక్ష్మణ్. దిద్యాల శేఖర్ , దిద్యల చెన్నకేశవ. కట్కూరి ప్రవీణ్. తెలుగమల్ల రాఘవేందర్. కేతావత్ శ్రీనివాస్. మోడీ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద తూప్రాలో ఘనంగా ఇఫ్తార్ విందు

## మైల విద్యాచరర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్

**శంషాబాద్. మార్చ్ 14. నేషనలిస్ట్ వాయిస్.**

ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అందరూ సోదర భావంతో కలిసి మెలిసి జీవించాలని పెద్దతూపుర గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు మైల విద్యాచరర్ అన్నారు. మైల విద్యాచరన్ ఆధ్వర్యంలో పెద్దతూప్రా గ్రామంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. గ్రామ మాజీ ఉపసర్పంచ్ సేగు అశోక్ కుమార్ . మాజీ ఎంపిటిసి దిద్యాల యాదగిరి. దిధ్యాల అశోక్. . పంచాయతీ సభ్యులు బొగ్గుల సురేష్ గౌడ్. కేతావత్ సాలి శ్రీనివాస్ నాయక్. తెలుగమ్మాళ్ల యాదయ్య ది.జంగయ్య. గౌస్ పాషా. సయ్యద్. ఉస్మాన్. ఆజం. పాషా. రబ్బాని. తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేసిన దిద్యాల నరేష్

## మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆశించిన నరేష్

**శంషాబాద్. మార్చ్ 14 . నేషనలిస్ట్ వాయిస్.**

పెద్ద తూప్రా గ్రామ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు గ్రామపంచాయతీ నాలుగవ వార్డు సభ్యుడు దిద్యాల నరేష్ పరీక్ష ఫ్యాడులను అందజేశారు. పెన్నులు కంపాక్స్ బాక్సులు వారికి అందజేశారు. వీటిని ఉపయోగించి విద్యార్థులు పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు . ప్రతి విద్యార్థి మంచి పేరు తెచ్చుకొని పుట్టిన గ్రామానికి కని పెంచిన తల్లిదండ్రులకు గౌరవాన్ని తీసుకురావాలని నరేష్ సూచించారు. మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్.గ్రామ సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్, ఉప సర్పంచ్ దిద్యాల శేఖర్, వార్డు సభ్యులు బొద్దం స్రవంతి శివకుమార్, దిద్యాల రాజు, నల్లోల చెన్నకేశవ్, నల్లోల అశోక్ గ్రామ పెద్దలు అంకం కుమార్ యాదవ్, దిద్యాల గౌతమ్, దిద్యాల నరసింహ, దిద్యాల శశికాంత్, కేతావత్ గోపాల్, కటుకూరి సురేష్, మైల కుమార్, కేతావత్ అరవింద్, బొగ్గుల ప్రకాష్, అంకం రాఘవేంద్ర, కేతావత్ లక్ష్మణ్, దిద్యాల శేఖర్, దిద్యాల చెన్నకేశవ్, కటుకూరి ప్రవీణ్, తెలగమల్ల రాఘవేందర్, కేతావత్ శ్రీను మోడీ కరుణాకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# పండగలా పబ్లిక్ ఎగ్జామ్స్ - త్రివేణి డైరెక్టర్ వీరేంద్ర చౌదరి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 14**

శనివారం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగబోతున్న పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ రాయబోతున్న త్రివేణి విద్యార్థులకు డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి శుభాకాంక్షలు తెలియజేస్తూ పరీక్షలలో చక్కని ప్రతిభ కనబరిచి,ఇంతకాలం పాఠశాలలో నేర్చుకున్న మరియు అనేక పరీక్షలు రాసిన అనుభవంతో చక్కగా రాయాలని, మంచి మార్కులు తెచ్చుకోవాలని తన సందేశం ద్వారా తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి ఖమ్మం విద్యార్థులు గత 22 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా అనేక ర్యాంకులు సాధించి అత్యుత్తమ సంస్థగా నిలబడిందని ఈ సంవత్సరం విద్యార్థులు కూడా అదే పేరును కొనసాగించాలని మళ్లీ త్రివేణి కి మంచిర్యాంకు ఇవ్వాలని ఆకాంక్షించారు. పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థులు మరియు ఇంతకాలం పరీక్షల కోసం వారిని సిద్ధం చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఇంచార్జ్ దగ్గరుండి వారికి మనోధైర్యాన్ని చెబుతూ చక్కగా రాసి మంచి ఉత్తీర్ణతతో, మంచి మార్కులు,మంచి ర్యాంకు సాధించి తద్వారా వారి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ పదవ తరగతి ఇంచార్జ్ శ్రీధర్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు








# ఘనంగా 13వ జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(మార్చి14)**


జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మెట్ పల్లి పట్టణ జనసేన పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి, వివేకానంద విగ్రహానికి,పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్లలను పంపిణీ చేయగా, రాధ్యు బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరం నిర్వహించగా జనసేన సైనికులు,పవన్ కళ్యాణ్ అభిమానులు సుమారు 60మంది స్వచ్ఛందగా రక్తదానం చేశారు. అయ్యప్ప గుడి ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం రోడ్డు పైన ఉండే నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందు తీసుకెళ్తామని,అలగే రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో జనసేన జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎలుగందుల అజయ్ కుమార్,బండి రమాదేవి, మ్యాదరపు మారుతి,అబ్బారి ఆనంద్ రాజ్ గౌడ్,కోటగిరి అరుణ్ గౌడ్,వన్నెల రాకేష్,కడరి శ్రీకాంత్, పర్రె సంతోష్,రాంప్రసాద్, యూసుఫ్ నగర్ ఉపసర్పంచ్ బసవేని రమేష్,బెజ్జరపు వినోద్, మణి సాయి,ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.



# వెలుగుమట్లలో ప్రభుత్వం రిసర్వే చేసి అనర్హులను తొలగించి అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 14**

ఖమ్మం వెలుగు మట్ల భూదాన్ భూమిలో ఇండ్లు కోల్పోయిన వారికి సరైన న్యాయం జరగలేదని అర్హులైన వారిని విస్మరించి అనర్హులకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం సరైంది కాదని ప్రభుత్వం వెంటనే రీసర్వే చేసి అసలైన వారికి ఇళ్లు ఇంటి స్థలాలు కేటాయించాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా కన్వీనర్ పాలకుర్తి కృష్ణ, జిల్లా మీడియా కన్వీనర్ మంద వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాలమేరకు స్థానిక బికె బజార్ లో గల తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా కార్యాలయం నందు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఖమ్మం వెలుగు మట్ల భూదాన్ భూముల్లో గత అనేక సంవత్సరాలుగా నివాసాలు ఉంటున్న వారి ఇళ్లను కూల్చివేసి నిరాశ్రయులను చేసిన విషయం దేశమంతా తెలుసన్నారు. అటువంటి వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం వెలుగు మట్ల భూదాన్ భూముల్లో మరళా 75 గజాల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టడాన్ని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా కమిటీ అభినందిస్తుందని కానీ అక్కడ అసలైన పేదవారికి ఇంటి స్థలం రాలేదని భూదాన్ భూముల్లో నివాసం లేని వారికి ఇంటి స్థలాలు కేటాయించారని అందువల్ల మరల ప్రభుత్వం రీసర్వే చేసి అసలైన భూదాన్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల భూదాన్ బాధితుల పక్షాన నిలబడి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బట్టు రాజేందర్, ఎదురుగట్ల చిట్టి మల్లు, నర్సింహా, నాగసాయి, యల్లయ్య తదితరులు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 14**

ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు చంద్ర గాని వెంకన్న -నాగమణిల ఏకైక పుత్రిక చంద్రగాని పూజిత వివాహవా వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించినారు, తరువాత 99 రోజుల ప్రణాళికలో భాగంగా హెల్త్ చెకప్ చేపించుకున్నారు మరియు నర్సరీనీ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ పి అనురాధ, హెల్త్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు





# కొనసాగుతున్న ఎన్ ఎస్ ఎస్ శిబిరం

**నేషనలిస్ట్ వాయిస్‌చండూరు మండలం మార్చి 14**

నల్గొండ జిల్లా చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఎన్ ఎస్ ఎస్ శిబిరంలో భాగంగా నల్గొండ జిల్లా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో ప్రజలకు పచ్చదనం, పరిశుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది.శనివారం జరిగిన కార్యక్రమంలో గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న పరిసరాలను శుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన శ్యామ్,పిఓ డాక్టర్ ఐత రాజు శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ ఉజ్జిని ఉషా అనిల్ రావు కళాశాల అధ్యాపక బృందం బాలసైదులు,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,జ్యోతి,పద్మజ, ప్రమీల,సంధ్య, సునీత, వెంకన్న,ఎన్ ఎస్ ఎస్ వాలంటర్స్ పాల్గొన్నారు.







# గృహ అవసరాలకు సైతం ఉపయోగపడే మొక్కలు పెంచాలి

## మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ గరిమ అగ్రవాల్

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సరీల్లో పరిశీలన

**నేషనలిస్ట్ వాయిస్‌జిల్లా ప్రతినిధి మార్చి 14**

గృహ అవసరాలకు సైతం ఉపయోగపడే మొక్కలను నర్సరీల్లో పెంచాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని సాయి నగర్, జే పీ నగర్ లో సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలను కలెక్టర్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా నర్సరీల్లో ఎన్ని రకాలు, ఎన్ని మొక్కలు పెంచుతున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీ మొత్తం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలోని నర్సరీలో రోడ్ల వెంట, అలాగే ఇతర చోట్ల నాటే మొక్కలతో పాటుగా గృహ వినియోగానికి ఉపయోగపడే మొక్కలు సైతం పెంచాలని సూచించారు.మునగ, పండ్ల, ఇతర రకాల మొక్కలను నర్సరీల్లో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో మొక్కలకు నీటిని పడుతూ సంరక్షించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళిక ప్రకారం మొక్కలను సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. పరిశీలనలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ఆర్డిఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ఘోర రోడ్డు ప్రమాదం లో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ యువకుడి దుర్మరణం

**నేషనలిస్ట్ వాయిస్‌జిల్లా ప్రతినిధి మార్చి 14**



సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి లో కాంట్రాక్ట్ బేసిక్ గా పని చేస్తున్న శ్రీకాంత్ అనే యువకుడు ఆసుపత్రి లో విధులు ముగించుకొని ఇంటికి వెళుతుండగా వేములవాడ మండలం అగ్రహారం వద్ద బైక్ అదుపుతప్పి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం లో మృతి చెందాడు. శ్రీకాంత్ మృతి కి సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తో పాటు ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఘన నివాళులు అర్పించారు అంతకముందు శ్రీకాంత్ పార్థివ దేహం సిరిసిల్ల కు రాగానే ఔట్ సోర్సింగ్ సిబ్బంది నిన్న టి వరకు మాతో కలిసి పని చేసి ఇలా అయిపోయావాని ఏడ్చిన తీరు అక్కడి వారందరిని కంట తడి తెప్పించాయి.

# కార్పొరేషన్ పరిధిలో బి ఆర్ టిపార్టీ మరింత పటిష్టం దిశగా అడుగులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 14**

జిల్లా పార్టీ కార్యాలయంలో బి ఆర్ టి యు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రైతుబజార్ అడ్డా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూడ ఆటో కార్మికులు సమాజానికి కీలక సేవలు అందిస్తున్నారని, వారి సంక్షేమం కోసం కార్మిక సంఘాలు బలంగా ఉండాలని ఆయన అన్నారు. బీ ఆర్ టి యు ఆటో యూనియన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి పని చేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పరచాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఆటో కార్మికులకు అనేక హామీలు ఇచ్చినా, ఇప్పటివరకు వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పగడాల నాగరాజు విమర్శించారు. ఆటో కార్మికుల సంక్షేమం, భీమా, రుణ సదుపాయాలు, పార్కింగ్ స్థలాల వంటి సమస్యలపై సరైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు.బీ ఆర్ ఎస్ పార్టీ ఎప్పటికీ కార్మికుల పక్షాన నిలబడుతుందని, ఆటో కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గం ఐక్యంగా పని చేస్తూ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని పగడాల నాగరాజు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ టి యు జిల్లా నాయకులు ఎండివై పాషా, బీ ఆర్ టి యు ఆటో యూనియన్ జిల్లా నాయకులు షేక్ సత్తార్ మియా, దడవాయి సంఘం అధ్యక్షులు కుమార్, ఆటో ట్యాలీ యూనియన్ అధ్యక్షులు స్వామి, బి ఆర్ టీ యు జిల్లా నాయకులు షేక్ కలీం, జిల్లా నాయకులు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు జానీ భాయ్, రైతుబజార్ అడ్డా కమిటీ సభ్యులు తాటి వెంకటి (అధ్యక్షులు), అడ్డ వైస్ ప్రెసిడెంట్ పాషా, అడ్డ కార్యదర్శి జిలాని, జాయింట్ సెక్రటరీ నాని (నరేందర్), కోశాధికారి నాగరాజు, కమిటీ మెంబర్లు షరీఫ్ షేక్, షేక్ నన్నే, ఏ రవి, ఎండి దస్తగిరి (బబ్బులు) తదితరులు పాల్గొన్నారు.





# మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**నేషనలిస్ట్ వాయిస్‌జిల్లా ప్రతినిధి మార్చి 14**

మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిరిసిల్ల పట్టణం నెహ్రూ నగర్ ఏరియాలో ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నిరంతరం మహిళా హక్కుల కొరకు పోరాడుతున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం లో మహిళలందరూ సభ్యులుగా చేరి సంఘం బలోపేతానికి కృషి చేయాలని అన్నారు దేశంలో మహిళలకు భద్రత లేకుండా పోతుంది ఇంటి నుండి బయటకు వెళ్ళితే మళ్ళీ ఇంటికి చేరుకునే దాకా ఎప్పుడు ఏం జరుగుతుంది ప్రతి మహిళ భయపడుతూ జీవిస్తున్న పరిస్థితి కొనసాగుతుంది స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న కూడా మహిళలు ఒంటరిగా స్వతంత్రంగా తిరిగే పరిస్థితి రాలేదు మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన నిర్భయ చట్టం లైంగిక వేధింపుల చట్టం వరకట్నం వేధింపుల చట్టం గృహహింస చట్టం ఇవి ఏమి మహిళలకు రక్షణ కల్పిస్తా లేవు దేశంలో అధికారిక గణింకాల లెక్కల ప్రకారంరోజుకు గంటకు ఇద్దరు మహిళలు లైంగిక దాడులకు గురవుతున్నారు ప్రతి 26 నిమిషాలకు ఒక మహిళ వేధింపులకు గురవుతుంది ప్రతి 34 నిమిషాలకు ఒక మహిళ అత్యాచారానికి గురవుతుంది పని ప్రదేశాల్లో భద్రత లేదు సమాన పనికి సమాన వేతనం అమలు కాదు అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందుతున్న పురుషులతోటి పోటీపడి సమానంగా పనిచేస్తున్న కూడా మనువాద భావాజాలం వలన అణిచివేయాలని చూస్తున్నారు మహిళను మనిషిగా చూసే సమాజం రావాలని అప్పుడే మహిళకు తగిన గౌరవం లభిస్తుంది . అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి జవ్వాజి విమల సూరం పద్మ . ఆడెపు రజిత గడప మాధవి నేల పెల్లి శ్యామల గురజాల మమత మల్లారపు నరసవ్వ రూప తదితరులు పాల్గొన్నారు



# పెద్ద షాపూర్ పి.హెచ్.సి లో ఉచిత ఆరోగ్య మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

## పాల్గొన్న సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్

**శంషాబాద్. మార్చ్ 14. నేషనలిస్ట్ వాయిస్.**


పెద్దషాపూర్ గ్రామ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరన్ని రాజేంద్ర నగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ స్థానిక సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ తో కలసి శనివారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా, శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య మేళాను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం చేరువ చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజా పాలనలో భాగంగా గ్రామ స్థాయిలో ఇలాంటి ఆరోగ్య మేళాలు నిర్వహించడం వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ మేళాలో బిపి, షుగర్ వంటి సాధారణ పరీక్షలతో పాటు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అనారోగ్య సమస్యలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే వైద్యులను సంప్రదించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సేవలందిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులను మరియు సిబ్బందిని ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో, మండల స్థాయి అధికారులు, వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



# దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న గాజుల రెంటాల మందా

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 14**

శనివారం రఘునాథపాలెం లో జరిగిన ఒక దశ దిన కార్యక్రమం లో పాల్గొన్న మన గ్రామ సర్పంచ్ జి కృష్ణరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెంటాల ప్రసాద్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మందా వెంకటయ్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# పది పరీక్షలు రాసే విద్యార్థులకు వైరా మున్సిపల్ చైర్మన్ శుభాకాంక్షలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 14**

ఈ సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయ బోతున్న విద్యార్థినులను వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ డాక్టర్ "కాపా చంద్రకళ" వైరా లోని బాలికొన్నత పాఠశాల లో కలుసుకుని పరీక్షల పట్ల భయం విడనాడి,చక్కగా పరీక్షలు వ్రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థినుల కు అభినందనలు తెలియజేశారు.పదవతరగతి పరీక్షలకు చాలా కష్టపడి విద్యార్థులను సిద్ధం చేసిన ఉపాధ్యాయుల నూ అభినందించారు




# స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. కూరపాటి ప్రదీప్ కుమార్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 14**

ఖమ్మం : నగరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం (గుట్ట) చైర్మన్‌గా ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎండోమెంట్ అధికారి సమత, ఈవో జగన్మోహన్ రావు సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు, నిర్వహించి దేవస్థానం చైర్మన్‌గా డా. ప్రదీప్ కుమార్ తో పాటు ఇతర సభ్యులు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సభ్యులు తెలిపారు. దేవస్థానం కమిటీ సభ్యులుగా కర్నాటి రాధిక, చిన్ని మధుసూదన్ రావు, చల్లా మధుసూదన్ రావు, మోర్ల శ్రీనివాస్, మందడపు సాయి వెంకటకృష్ణ, కొల్లా నాగేందర్, చారుగుండ్ల రవికుమార్, పంతం సీతారాములు, శనగవరపు ప్రసాద్ తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొని నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో ముందుకు సాగుతూ

## నేడు 13 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం

మరోవైపు వినూత్న ఆలోచనలతో ప్రజల వద్దకే (వ్యాది నిర్ధారణ) పరీక్షలు

మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ముఖ్యం

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్‌చండూరు/ మునుగోడు మండలం మార్చి 14**

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో నివసించే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవ కార్యక్రమాలు చేపట్టారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. దాంట్లో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా సొంత ఖర్చుతో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ కంటి ఆపరేషన్లు చేయిస్తున్నారు.ఇప్పటివరకు 12 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 9034 మందికి కంటి పరీక్షలు జరిపి 1970 మందికి విజయవంతంగా కంటి పరీక్షలు చేయించారు. వీరిలో రెండు కండ్లు ఆపరేషన్ చేయించుకున్న వాళ్ళు చాలామందే ఉన్నారు. కంటిచూపు సమస్యతో తమ పనులు కూడా తాము చేసుకోలేని స్థితిలో ఉన్న వృద్ధులకు మహిళలకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు వారి కండ్లలో వెలుగులు నింపుతున్నాయి.

ఉచిత కంటి వైద్య శిబిరాలలో మరో ముందడుగు ల్యాబ్ ఆన్ వీల్స్ తో ప్రజల వద్దకే (వ్యాధి నిర్ధారణ) పరీక్షలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలలో పరీక్షలు చేయించుకోవడానికి వస్తున్న కొంతమందికి వివిధ కారణాలవల్ల కంటి ఆపరేషన్లు చేయలేకపోతున్నారు డాక్టర్లు ఈ పరిస్థితిని అర్థం చేసుకొని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఇతర ఏ అనారోగ్య సమస్యలు ఉన్న కూడా వాటిని ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల దగ్గరే పరీక్షించే విదంగా "మొబైల్ ల్యాబ్ కం ఆసుపత్రిని"అందుబాటులోకి తీసుకొస్తున్నారు.కంటి పరీక్షలతో పాటు ఇతర పరీక్షలు కూడా ఈ మొబైల్ ల్యాబ్ కం ఆసుపత్రిలో చేస్తారు.వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి డాక్టర్ల సలహా మేరకు అవసరమైతే వారికి ఏ ఏ మందులు వాడాలనే సూచనలు కూడా దీని ద్వారా ఇస్తారు.దీంతో ఇప్పటివరకు కేవలం కంటి పరీక్షలకే పరిమితమైన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు శిబిరానికి వచ్చిన పేషెంట్ ఏ ఏ వ్యాధుల వల్ల ఇబ్బంది పడుతున్నాడనే సమాచారాన్ని కూడా ఈ మొబైల్ ల్యాబ్ కం ఆసుపత్రి ద్వారా నిర్ధారణ చేసుకోవచఆదివారం




**ఆదివారం 13 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం**

మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండల గ్రామ ప్రజలకు ఇప్పటికే ఒకసారి నాంపల్లి మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి 1028 మందికి పరీక్షలు జరిపి వారిలో 229 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు. మరోసారి మునుగోడు లోని క్యాంపు కార్యాలయం ఆవరణలో ఆదివారం నాంపల్లి మండల ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నుండే "మొబైల్ ల్యాబ్ కమ్ ఆసుపత్రి" సేవలు కలిపిస్తున్నారు.రాజగోపాల్ రెడ్డి,తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "శంకర కంటి ఆసుపత్రి ఫీనిక్స్ ఫౌండేషన్" సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ నియోజకవర్గంలోని నిరుపేదలు అనారోగ్యంతో బాధపడకుండా ఉండాలని, వ్యక్తులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాల ఆరోగ్యంగా ఉంటాయని,కుటుంబాల ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే నాణుడి ని నిజం చేస్తున్నారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఈపీఎఫ్ ను రద్దుచేసి జిపిఎఫ్ గా మార్చాలని వినతి

సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని

తెలిపిన - ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**నేషనలిస్ట్ వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 14**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం ఈ పి ఎఫ్ నుండి జీపీఎఫ్ కు మార్పు విషయంలో 1999 నుండి 2003 మధ్యకాలంలో నియమితులైన విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేస్తూ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ,ప్రస్తుతం ఈ పి ఎఫ్.విధానంలో ఉండడం వల్ల ఉద్యోగుల భవిష్యత్తు భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు.ముఖ్యంగా పదవీ విరమణ అనంతరం నిరంతర పెన్షన్ సౌకర్యం లేకపోవడం వల్ల కార్మికులు,వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని వివరించారు. అలాగే వయస్సు పెరిగే కొద్దీ ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చులు కూడా అధికమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెన్షన్ అనేది ప్రతి ఉద్యోగికి ఉండాల్సిన హక్కు అని కార్మికులు తెలిపారు. 1999 నుండి 2003 మధ్యకాలంలో నియమితులైన విద్యుత్ ఉద్యోగులను ఈ పి ఎఫ్ విధానం నుండి జీపీఎఫ్ విధానానికి మార్చి,వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ,ఈ అంశాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యను ఎమ్మెల్యే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం వద్ద ప్రస్తావించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 1104 జిల్లా అధ్యక్షులు పడిగం యాదగిరి,మీర్జా షకీల్ బేగ్,టి.రమేష్ రెడ్డి,బొట్ల రాజేశ్వర్,గుమ్మడి ఆంజనేయులు,బండపల్లి ఆంజనేయులు, బాబురావు, నానచర్ల నరసింహ, రాజమల్లయ్య, సత్తయ్య, ఉప్పలయ్య,కే.శ్రీనివాస్, విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ధనసిరి దివ్య అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ను సన్మానించిన

డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య పి ఎల్ పౌండేషన్

స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు

**నేషనలిస్ట్ వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 14**

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం తుమ్మలపల్లి గ్రామం సామాజిక కార్యకర్త ధనసిరి ప్రకాష్ కూతురు దినసరి దివ్య అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఆఫీసర్ను శనివారం డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య పిఎల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సూపర్డెంట్ ను అభినందించడం జరిగింది తల్లిదండ్రులు ప్రకాష్ రాణి ఎంతో కష్టపడి తన కూతుర్ని చదివించడం జరిగింది గ్రూప్ ఫస్ట్ లో ర్యాంక్ సంపాదించుకున్న ధనసిరి దివ్య కష్టపడి చదువుకోవడం మంచి ఉద్యోగాన్ని సంపాదించుకోవడం తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడం జరిగింది కష్టపడితే ఏదైనా సాధ్యమే అంటున్న దివ్య నాకు వచ్చిన ఉద్యోగం సమర్థవంతంగాను నిస్వార్థంతో ఇచ్చిన బాధ్యతను వమ్ము చేయకుండా కృషి చేస్తానన్నారు.లక్ష్మయ్య మాట్లాడుతూ దివ్య,ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి చదువుకు పేదరికం అడ్డు లేదు ఆర్థికము అసలే కాదు కష్టపడితే కలదు సుఖం ఆడపిల్లలంటే అలుసా అన్నింటిలో ముందు ఉంటాము తెలుసా అనే నినాదాన్ని నిరూపించిన దివ్య ఈ కార్యక్రమంలో కావ్య, అమృతమ్మ,అభిలాష్, జశ్వంత్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాలు పోతున్న పట్టించుకోని అధికారులు

రంగంలోకి దిగిన సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్

**నేషనలిస్ట్ వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 14**

యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి నుండి గజ్వేల్, సిద్దిపేట వెళ్లే నేషనల్ హైవే ఎన్హెచ్ 161 రోడ్డు అనేక గుంతలమయంతో ఉన్నది గతంలో అనేకమంది ఇక్కడ ప్రాణాలు కోల్పోవడం జరిగింది,గతంలో ఈక్కడ అనేక యాక్సిడెంట్లు జరిగినవి అయినా కానీ ఎవరు పట్టించుకోలేదు,అందుకే జేతురశీ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ తన సొంత నిధులతో జెసిబి,ట్రాక్టర్ తో మట్టిని తీసుకొని ఆ గుంతలను పూడ్చడం జరిగింది.ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరవాలని తెలియజేశారు,మరో ప్రాణం పోకముందుకే ఈ రోడ్డుని మారుమతులు చేపించాలని కోరారు,ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.





# పువ్వాడ నగర్ నర్సరీ నారు వెయ్యడం జరిగింది

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 14**

రఘునాథపాలెం: మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామం లోని నర్సరీ లో సర్పంచ్ షేక్ సిద్దిక్, కార్యదర్శి మహేష్ నేతృత్వం మొక్కల నారు పెట్టించడం జరిగింది.




# ఆందోత్సవాలతో స్మార్ట్ కిడ్జ పాఠశాల వార్షికోత్సవ సంబురం

- స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దడం అభినందనీయం.. నగర మేయర్ పునుకొల్లు నీరజ
- అత్యాధునిక డిజిటల్ వెలుగుల్లో హోరెత్తిన విద్యార్థుల నృత్యాలు

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 14,**

స్మార్ట్ కిడ్జ పాఠశాల 14వ వార్షికోత్సవం పాఠశాల మైదానంలో శనివారం అత్యాధునిక డిజిటల్ వెలుగుల్లో సంబురంగా జరిగింది.తొలుత విద్యార్థుల స్వాగత నృత్యంతో అతిథులను, తల్లిదండ్రులను ఘనంగా ఆహ్వానించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించి అధ్యక్షఉపన్యాసం చేశారు. తమ పాఠశాల గత 14 సంవత్సరాలుగా విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతికం, సైన్స్ ఎక్స్పో , ఒలింపియాడ్ లు తదితర అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో తమ పాఠశాలకు ఎక్సలెన్సీ పురస్కారం లభించడం పాఠశాల పనితీరుకు దర్పణంగా నిలిచిందన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చి దిద్దుతున్నామన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ముఖ్య అతిథి నగర మేయర్ పూనకొల్లు నీరజ మాట్లాడుతూ చిన్నారులను స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దడం అభినందనీయం అని పేర్కొన్నారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. జాతీయ, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలలో పాఠశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక బహుమతులను సొంతం చేసుకోవడం వారి ప్రతిభకు దర్పణంగా నిలిచిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుల్లో ఎదిగేందుకు స్మార్ట్ కిడ్జ్ పాఠశాలను ఎంపిక చేసుకోవడం హర్షనీయమన్నారు. పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య గత సంవత్సర కాలంలో పాఠశాలలో జరిగిన కార్యక్రమాల వివరాలతో పాఠశాల నివేదికను సభలో సమర్పించారు. ఈ వార్షికోత్సవంలో మరో అతిథి స్థానిక కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు , పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు హుషారుగా పాల్గొన్నారు. సభలో ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పో , గ్రాడ్యుయేషన్ డే, వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతి ప్రధానం చేశారు. సభానంతరం విద్యార్థులు ప్రదర్శించిన జానపద , సాంప్రదాయ, పాశ్చాత్య నృత్యాలు, లఘు నాటికలు హోరెత్తించాయి.అఖండ, కంగువా, నరసింహ స్వామి అవతారం,సమ్మక్క సారక్క నృత్యం సభికులను మంత్రముగ్ధులను చేశాయి.నూతన ఒరవడితో వినూత్నంగా డిజిటల్ లైట్ల వెలుగు జిలుగులతో నిర్వహించిన స్మార్ట్ కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం అందరిలో ఉత్సాహాన్ని నింపింది.




# ఖమ్మం నూతన బస్టాండ్ నుంచి హైద్రాబాద్ మియాపూర్ ఏసీ రాజధాని నాన్ స్టాప్ సర్వీసులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 14**



ఖమ్మం పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఖమ్మం నూతన బస్టాండ్ నుండి హైదరాబాద్, మియాపూర్ తదితర ప్రాంతాలకు ఏసీ రాజధాని నాన్‌స్టాప్ బస్సులు, సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు ప్రతి 45 నిమిషాలకు ఒక నాన్‌స్టాప్ ఏసీ రాజధాని బస్సు నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఖమ్మం నూతన బస్టాండ్ నుంచి మియాపూర్‌కు ఏసీ బస్సులు ఉదయం 3.15 గంటలకు, మధ్యాహ్నం 12.30 గంటలకు, సాయంత్రం 4.15 గంటలకు, సాయంత్రం 6.40 గంటలకు, రాత్రి 11.15 గంటలకు నడుస్తాయి. అలాగే మధ్యాహ్నం 3.00 గంటలకు బెంగుళూరుకు ఏసీ లహరి స్లీపర్ బస్సు కూడా అందుబాటులో ఉందని తెలిపారు.ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు నాన్‌స్టాప్ ఏసీ రాజధాని బస్సులు ఉదయం 4.00 గంటల నుంచి రాత్రి 10.45 గంటల వరకు ప్రతి 45 నిమిషాలకు నడుస్తాయి. అలాగే హైదరాబాద్ నుంచి ఖమ్మంకు కూడా ఇదే విధంగా ఉదయం 4.15 గంటల నుంచి రాత్రి 11.30 గంటల వరకు నాన్‌స్టాప్ ఏసీ రాజధాని బస్సులు తిరుగు ప్రయాణం చేస్తాయని వెల్లడించారు.అదనంగా ఖమ్మం నుంచి శ్రీశైలం వరకు రాత్రి 12.15 గంటలకు సూపర్ లగ్జరీ బస్సు నడుస్తుండగా, విశాఖపట్నంకు ఉదయం 7.30 గంటలకు, సాయంత్రం 7.00 గంటలకు, రాత్రి 9.00 గంటలకు సూపర్ లగ్జరీ బస్సులు నడుస్తున్నాయి. అలాగే ఉదయం 9.00 గంటలకు ఏసీ రాజధాని బస్సు కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సురక్షితమైన, సుఖవంతమైన ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని ఆయన సూచించారు. టికెట్ రిజర్వేషన్ కోసం ఖమ్మం బస్ స్టేషన్‌లోని రిజర్వేషన్ కౌంటర్‌ను సంప్రదించవచ్చని, లేదా ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ టీ జి ఎస్ ఆర్టీసీ బస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా టికెట్లు పొందవచ్చని ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# 10 వ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన స్థానిన సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు

**నేషనలిస్ట్ వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 14**

యాదాద్రి భువనగిరి జిల్లా శనివారం భువనగిరి పట్టణంలోని గంజ్ హై స్కూల్,భువనగిరిలోని ప్రభుత్వ బాలుర పాఠశాల , భువనగిరి లోని విజ్ఞాన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షకు విద్యార్థులు ఎంతమంది హాజరయ్యారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు భయాందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, తాగునీరు,కూర్చునే ఏర్పాట్లు,భద్రతా చర్యలు , మెడికల్ సిబ్బంది,తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించి పరీక్ష పూర్తయిన వెంటనే జవాబుకు పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో పరీక్షా కేంద్రాల సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మన కృషి అగ్రిడ్రోన్ సెంటర్ ను ప్రారంభించిన

## - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**నేషనలిస్ట్ వాయిస్యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 14**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం పాత గుట్ట రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మన కృషి అగ్రి డ్రోన్ సెంటర్" ను ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి అగ్రి డ్రోన్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ,ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టడం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని తెలిపారు. అగ్రి డ్రోన్ల ద్వారా పంటలపై మందులు పిచికారీ చేయడం, ఎరువులు వేయడం,పంటల పరిస్థితిని పరిశీలించడం వంటి పనులు తక్కువ సమయంలో,తక్కువ ఖర్చుతో చేయగలమని అన్నారు. దీని వల్ల రైతుల శ్రమ తగ్గడంతో పాటు దిగుబడులు పెరగడానికి కూడా సహాయపడుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడానికి యువత ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. రైతులకు కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం గ్రామీణ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అనంతరం అగ్రి డ్రోన్ సెంటర్ నిర్వాహకులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



# పదవ తరగతి పరీక్షలకు మొదటిరోజు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు

**నేషనలిస్ట్ వాయిస్చండూరు మండలం**

**మార్చి 14**



పదవ తరగతి పరీక్షలలో మొదటిరోజు నల్గొండ జిల్లా చండూరు మండలంలో628 విద్యార్థులకు గాను 625 విద్యార్థులు హాజరయ్యా. ముగ్గురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు అని మండల విద్యాధికారి వి.సుధాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెంటర్ నెం :29065 గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో (199/200) ఒక్కరు. సెంటర్ నెం:29064 సన్ షైన్ పాఠశాల లో (228/230) ఇద్దరు. సెంటర్ నెం:29063 (198/198) విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు.

# నేడు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు మండలం మార్చి 14**



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. మొదటగా మునుగోడు క్యాంపు కార్యాలయం ఆవరణలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 13వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించనున్నాడు. నల్గొండ జిల్లా చండూరు మండలం బోడంగిపర్తి గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన. చండూరు మండలం బంగారు గడ్డ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన. చండూరు మండలం నెర్మట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన. చండూరు మండలం తిమ్మారెడ్డి గూడెం నుండి తుమ్మలపల్లి వరకు రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన. నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం సరంపేట గ్రామం నుండి శివన్న గూడెం వరకు రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొననున్నాడు.

# నీటినీ వృధా చేయకుండా, సాగు, తాగు నీటిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వాడుకోవాలి

## బొడ్డు సురేందర్ రావు నీటిపారుదల శాఖ రిటైర్డ్ ఈఈ

**నేషనలిస్ట్ వాయిస్రామన్నపేట మండలం మార్చి 14**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ వాన కాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడం మూలంగా భూగర్భ జలాలు అమాంతం పెరిగిపోయిందని, ఆ నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తాగు, సాగునీటిని పొదుపుగా వాడుకొని పక్షంలో భూగర్భ జలం పెరిగిన స్థాయిలోనే అడుగంటే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో పలు ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటున్నట్లు వార్తాపత్రికల్లో వార్తా కథనాలు వస్తున్నాయని అన్నారు. నల్లాల ద్వారా వచ్చే నీటిని వృధా చేయరాదని, నల్ల నీటిని పట్టుకున్న తర్వాత మిగతా నీటిని వృధాగా మురికి కాలువల్లోకి వదిలేయకుండా నల్లను బందు చేయాలని ఆయన సూచించారు. రైతులు అదేపనిగా మోటర్ ఆన్ చేసి నీటిని వృధా చేయరాదని, పంటలకు సరిపోయిన తర్వాత మోటార్ విధిగా బంద్ చేయాలని ఆయన సూచించారు. మంచినీరు కలుషితమైతే ఆరోగ్యం దెబ్బతింటుందని, నీటిని సురక్షితంగా ఉంచాలని, సురక్షిత నీటిని సేవించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ వేసవికాలంలో ఎండలు తీవ్రత కూడా అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించినందున తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని ఆయన తెలిపారు.

# క్రమశిక్షణ, దానగుణం, సహనం రంజాన్ మాసం మనకు నేర్పే మంచి విషయాలు ఏలూరు శ్రీనివాసరావు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 14**

ఖమ్మం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి అధ్యక్షతన ముస్లింలకు రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ ఇందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరి శ్రీనివాసరావు , టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టీజీఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ , శ్రీనివాస్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ రెవెన్యూ, హాజరయ్యారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ రంజాన్ అనేది కేవలం ఉపవాసం ఉండే నెల మాత్రమే కాదు, ఇది ఆత్మశుద్ధి చేసుకునే నెల. ఈ పవిత్ర మాసంలోనే దివ్య ఖురాన్ భూమిపైకి అవతరించింది. అందుకే ముస్లిం సోదరులందరూ ఈ నెలను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పండగ ప్రాముఖ్యత వివరించారు,సూర్యోదయానికి ముందు (సహర్) నుండి సూర్యాస్తమయం (ఇఫ్తార్) వరకు ఆహార పానీయాలు తీసుకోకుండా ఉండటం వల్ల మనసుపై నియంత్రణ, క్రమశిక్షణ పెరుగుతాయని, మన దగ్గర ఉన్న సంపదలో కొంత భాగాన్ని పేదవారికి దానం చేయాలని,ఆకలి విలువ ఏమిటో తెలిసినప్పుడే, తోటివారి ఆకలిని తీర్చాలనే ఆలోచన వస్తుంది, కోపాన్ని వదిలేసి, అందరితో ప్రేమగా మెలగడం ఈ పండుగలోని ముఖ్య ఉద్దేశమని, రంజాన్ పండుగ సమాజంలో శాంతి, సోదరభావం మరియు ఐక్యతను పెంపొందిస్తుంది. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి 'ఇఫ్తార్' విందుల్లో పాల్గొనడం మన భారతీయ సంస్కృతికి ఒక గొప్ప నిదర్శనం,అల్లాహ్ ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకుంటూ, అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఇఫ్తార్ విందుని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్ గంగవరపు నరేందర్, ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్లింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ బి విజయకుమార్, టీజీవో మాజీ అధ్యక్షులు కష్టాల సత్యనారాయణ, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసు రావు, కొనిదెన శ్రీనివాసరావు, టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు వెంకన్న, దుర్గాప్రసాద్, తాళ్లూరు శ్రీకాంత్, ఏలూరి కోనర్, నాలుగో తరగతి సంఘ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు బిక్కు నాయక్, కాంపాటి వెంకటరమణ, డ్రైవర్ సంఘ అధ్యక్షులు, వెంకటేశ్వరరావు, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, షేక్ అస్లాం, సయ్యద్ జిలాని, ఏమే హలీం , ఎండి ముజాహిద్ , ఎం ఏ గౌస్ , తాజుద్దీన్,






జహీరుద్దీన్ , జి పుల్లయ్య రెవెన్యూ అసోసియేషన్, శేఖర్ రంజాన్ అలీ యుటిఎఫ్ అధ్యక్షులు, డాక్టర్ రమేష్ బాబు, , పరిషిక పుల్లయ్య మేదరమెట్ల సుబ్బయ్య కళ్యాణ నాగేశ్వరరావు షేక్ మున్సూర్ వెంకటరావు వై వెంకటేశ్వరరావు, తదితరులు హాజరయ్యారు

# మద్దిశెట్టి నీ పరామర్శించిన శివాజీ పాణి గ్రహి

**భద్రాద్రి బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 14**

ఒడిశా రాష్ట్రం కు చెందిన శివాజీ పాణిగ్రాహి, సోమవారం నాడు జరగబోయే ఆపరేషన్ విషయం తెలుసుకొని తెలంగాణ స్టేట్ ఎన్సీపీ అధ్యక్షులు మద్దిశెట్టి సామేలుని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు మరియు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కూడా మద్దిశెట్టి సామేలు ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ప్రార్థించారు. ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మీడియా సెల్



# సీఐ చేతుల మీదుగా కొత్త మొబైల్ షాప్ ప్రారంభం

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 14, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం: మండల కేంద్రంలోని మార్కెట్ రోడ్ లో శృతి, కార్తీక్ లు నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ సత్య మొబైల్ షాప్ను అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని అతిథులను ఆహ్వానించి శుభాకాంక్షలు అందుకున్నారు. సీఐ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం రోజువారీ జీవితంలో ఎంతో ముఖ్యమైందని తెలిపారు. ప్రజలకు మంచి నాణ్యత గల మొబైల్ ఫోన్లు, సేవలు అందించాలని షాప్ యజమానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కొడాలి వెంకటేశ్వరరావు, కొండలరావు,ఇసంపల్లి కృష్ణ, గద్దల రామకృష్ణ, మురికిపూడి అశోక్ యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు.







# పువ్వాడ నగర్ గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 14**

పువ్వాడ నగర్ గ్రామం లో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యం లో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు దీవెనలతో నిర్మించబడిన షేక్ సైదులు-కీర్తి ఇందిరమ్మ ఇంటిని గ్రామ సర్పంచ్ షేక్ సిద్దిక్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమం, మత పెద్దలు,పాల్గొన్నారు.





# పినపాకలో అభివృద్ధి జోరు సంక్షేమ పథకాల అమలులో ఎమ్మెల్యే పాయం ముందంజ

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 14, పినపాక ప్రతినిధి.**

పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పనితీరు ప్రజల్లో ప్రశంసలు అందుకుంటోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అభివృద్ధి పనుల్లో ముందంజలో ఉన్న ఎమ్మెల్యేలలో ఆయన ఒకరిగా స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులతో సమన్వయం చేస్తూ వెంటనే పరిష్కారాలు చూపుతున్నారని ప్రజలు చెబుతున్నారు. సిసి రోడ్ల నిర్మాణం,బిటి రోడ్ల నిర్మాణం, నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటు గ్రామాలకు తాగునీటి సౌకర్యం, డ్రైనేజీలు నిర్మాణం, కొత్త భవనాల నిర్మాణం, ప్రాజెక్టులు, రైతులకు సాగునీరు, వంతెనల నిర్మాణం, వివిధ రకాల అభివృద్ధి పనులు ,గృహ జ్యోతి ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు బీమా, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్, వంటి పథకాలు నియోజకవర్గంలో ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ఈ పథకాల వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరట లభిస్తోందని చెబుతున్నారు. గ్రామాల్లో సమస్యలు తెలియజేసిన వెంటనే స్పందించి పనులు చేయిస్తున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని స్థానికులు అంటున్నారు. ఇదే విధంగా అభివృద్ధి కొనసాగితే భవిష్యత్తులో మంత్రి పదవి వంటి అవకాశాలు కూడా రావచ్చని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



# ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ ఢిల్లీలో యువజన కాంగ్రెస్ తలపెట్టిన పార్లమెంటు ముట్టడికి తరలిరండి

యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ పిలుపు

ముఖ్య అతిథిగా హాజరై ఛలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 14**

అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన ఢిల్లీలో తలపెట్టిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి జిల్లాలోని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ యువజన కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోని రైతుల పొట్ట కొట్టే విధంగా కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అమెరికాతో చీకటి ఒప్పందం చేసుకొని అమెరికా నుండి దిగుమతి చేసుకునే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల ఎత్తివేసి భారతదేశంలో ఉన్న రైతులను రోడ్డున పడేవేసిందని ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాల్సిందిగా భారతదేశంలోని ప్రతిపక్షాలన్నీ ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు నిలదీసిన మోడీ ప్రభుత్వంలో చలనం లేదని, ఈ విషయంపై నిత్యం పోరాటాలు చేస్తున్న యువజన కాంగ్రెస్ కార్యకర్తలను అభినందించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ కార్యకర్తలపై మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కేసులు బనయించడమే పనిగా పెట్టుకొని ఉద్యమాలను అణిచివేయాలని చూస్తుందని అయినప్పటికీ దేశ ప్రజల హక్కులను కాపాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా కేసులకు భయపడే ప్రసక్తే లేదని, ఈరోజు భారతదేశంలో ఉన్న రైతుల పక్షాన పోరాడుతూ అఖిల భారతీయ యువజన కాంగ్రెస్ భారత్ మరియు అమెరికా యొక్క చీకటి ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా ఉన్న



యువజన కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొని పార్లమెంటు ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్టు యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ తెలియజేశారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న యువజన కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొని ఢిల్లీ బయలుదేరుతున్నట్టు తెలియజేశారు అందుబాటులో ఉన్న ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త ఈ కార్యక్రమంలో భాగస్వామి అవ్వాల్సిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో అంజనీ కుమార్, బాలగంగాధర్, ఆదర్శ్, హృదయ్ కిరణ్, బెల్లం సాయి తేజ, అంబటి ఈశ్వర్, చల్లగొండ్ల సాయి తేజ, ఖైసర్, యశ్వంత్, యడ్లపల్లి తరుణ్ మరియు యువజన కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు...

# మోటకొండూరు మండలం పరిధిలో పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**నేషనలిస్ట్ వాయిస్యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 14**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మోటకొండూర్ మండలం దివాలావార్ పూర్ గ్రామంలో సీ.సీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.అలాగే ఆరెగూడెం గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.మోటకొండూరు పట్టణంలో సీ.సీ రోడ్డు నిర్మాణానికి శంకు స్థాపనతో పాటు అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి కూడా శంకుస్థాపన నిర్వహించారు. అదేవిధంగా స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా కూరగాయల మార్కెట్ భవనాన్ని ప్రారంభించారు. మాటూర్ లో సీ.సి రోడ్డు,ఇక్కుర్తి సీ.సి రోడ్డు.చామపూర్, సీ.సి. రోడ్డు, చెందేపల్లి,మహిళా బిల్డింగ్, వర్టూరు. మహీళా బిల్డింగ్,సీ.సి రోడ్డు.కాటెపల్లి.లో కుర్మ సంఘం భవనం,ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం,సీ.సీ రోడ్డు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ,గ్రామాల అభివృద్ధి,ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, మహిళా సంఘాల భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు వంటి మౌలిక వసతులు అభివృద్ధి చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి,సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్,పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్,జన్నె సిద్ధులు, దివ్య,ఆకుల శ్రీనివాస్, కందుల చిరంజీవి,వాకిటి లింగారెడ్డి,నగేష్,సరిత మచ్చేందర్.బొడిగె.బాలరాజు,రాజు,తహశీల్దార్ రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో ఇందిరా మండల నాయకులు మాజీ ఎంపిటిసిలు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అనాథ ఆశ్రమంలో పిల్లల మధ్య వేడుకలు నిర్వహించిన జనసేన నాయకులు

**జమ్మికుంట, మార్చి 14 నేషనలిస్ట్ వాయిస్**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హుజూరాబాద్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భవించి 12 ఏళ్లు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, జమ్మికుంట మండలం కొత్తపల్లిలోని స్పందన అనాథ ఆశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆశ్రమ పిల్లలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ జనసేన నాయకులు పల్లె మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. జనం కోసం, జన క్షేమం కోసమే ప్రియతమ నేత పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీని స్థాపించారని తెలిపారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే అధినేత ఆశయాలకు అనుగుణంగా తామంతా పని చేస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలో నిజమైన మార్పు కేవలం జనసేనతోనే సాధ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిరుపేదలకు, బాధితులకు అండగా ఉండటమే తమ పార్టీ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ప్రవీణ్, మహేష్, దేవి శ్రీనివాస్, శివాజీ, అజయ్, సంతోష్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో, మాజీ ఎంపీపీ వైస్ ఎంపీపీ

**దండేపల్లి మార్చ్-14(నేషనలిస్ట్ వాయిస్)**

దండేపల్లి మండలం వెల్గనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అక్కల బుచ్చన్న నూతన గృహప్రవేశ వేడుక శనివారం జరుగగా మండల మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ తులసి మాజీ ఎంపీటీసీ ముత్తే రాజన్న మాజీ సర్పంచ్ లింగల తిరుపతి కొప్పుల మల్లేష్ మాజీ ఎంపీటీసీ చుంచు లక్ష్మినారాయణ మెంగని సత్తయ్య మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# రాధాస్వామి సత్సంగంకు స్టీల్ ప్లేట్ల పంపిణీ

గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఉదారత

**హుజూరాబాద్, మార్చి 14 నేషనలిస్ట్ వాయిస్**

హుజూరాబాద్ మండల కేంద్రంలోని రాధాస్వామి సత్సంగంలో అన్నదాన కార్యక్రమ నిర్వహణ కోసం గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు శనివారం 50 స్టీల్ ప్లేట్లను విరాళంగా అందజేశారు. సత్సంగంలో ప్రతి శని, ఆదివారాల్లో హైదరాబాద్ వాస్తవ్యులు శంకర్ లాల్, ముకుంద లాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. ఈ భోజన సౌకర్యం నిమిత్తం ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఈ ప్లేట్లను సత్సంగం చైర్మన్ మురికి రవీందర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మురికి రవీందర్ మాట్లాడుతూ.. శంకర్ లాల్, ముకుంద లాల్ గత పది సంవత్సరాలుగా నిరంతరాయంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, వారి సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. అన్నదాన కార్యక్రమానికి మద్దతుగా మధురమ్మ ట్రస్ట్ వారు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోయల్ కార్ దుర్గాజి, మునిగంటి నాగరాజ్, తిరునగరి రమేష్, తాళ్లపల్లి రమేష్, చింత అనిల్ కుమార్ మరియు అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలు పాల్గొన్నారు.




# ప్రజలకు అన్నివేళలా అండగా ఉంటా సర్పంచ్ మాలావత్ నందిని అశోక్ నాయక్

దండేపల్లి మండలం తానిమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో బావురుగూడం కు చెందిన గంధం బుచ్చన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం స్థానిక సర్పంచ్ మాలావత్ నందిని అశోక్ నాయక్ మృత్యుడీ కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా ఒక బియ్యం సంచి నగదు 500/ఆర్థిక సహాయం అందించి చేయూతనిచ్చారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ ఇంటికి ఆపద వచ్చిన ఇంటి పెద్దకొడుకుల అండగా ఉంటానని హామీనిచ్చారు ఈకార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# చిన్నంబావి మండల కేంద్రం లో మహావృక్షాలు నరికివేత

మండల పరిధిలో అక్రమ కలప రవాణాను ఆపేదెవరు

పలుమార్లు వార్తలు వచ్చిన పట్టించుకోని అధికారులు

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని అక్రమ కలప రవాణా వ్యాపారం జోరుగా సాగుతుంది. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో రైస్ మిల్ దగ్గర రోడ్డుకు ఇరువైపులా ఉన్న మహావృక్షాలను నరికి వేయడం జరిగింది. ఈ మహా వృక్షాలు నరికివేతలో కొంతమంది దళారులు కలప అక్రమ వ్యాపారం చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. గతంలో చిన్నంబావి మండల కేంద్రంలో ఎన్నో మహా వృక్షాలకు నరికి వేసిన సందర్భంలో ఫారెస్ట్ అధికారులు తూతూ మంత్రంగా కేసులు నమోదు చేస్తాం అని చెప్పి ఈరోజు వరకు ఎలాంటి చర్యలు తీసుకుపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోవడం జరుగుతుంది. ఇప్పటికైనా వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారులు చిన్నంబావి మండల కేంద్రంలో ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి మహావృక్షాలు అక్రమార్కుల నుండి కాపాడవలసినదిగా మండల ప్రజలు కోరుచున్నారు. ఈ రైస్ మిల్ దగ్గర మహావృక్షాలను నరికి వేసిన అక్రమార్కులు పక్కనే తహసిల్దార్ కార్యాలయం ఇటుపక్క పోలీస్ స్టేషన్ ఈ వృక్షాలను నరికివేస్తే ఈ రోజు వరకు ఎవరు కూడా ఈ సమస్య పైన ఏ అధికారులు కూడా చూచి చూడనట్టు వెళుతూనారే తప్ప ఎవరు కూడా స్పందించలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటాలని, తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని, ఈ చెట్లు మానవాళికి ఎంతో ఉపయోగమని, చెబుతూ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రోడ్ల వెంట ప్రభుత్వ స్థలాలలో మొక్కలు పెంచుతూ ఆ మొక్కలను కాపాడుతుంటే, మరోపక్క ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల, అధికారులు ఎవరిపైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన, పెద్ద పెద్ద మహా వృక్షాలు నేలమట్టం చేస్తూ అక్రమ కలప రవాణా చేస్తున్నారు. ఫారెస్ట్ మరియు రెవెన్యూ అధికారుల అండ దండలతో అక్రమ కలప రవాణా జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాల్టా చట్టం ప్రకారం ఒక చెట్టు నరకాలంటే ప్రభుత్వం పరిమిషన్ తీసుకోవాలి అలాగే 10 మొక్కలు నాటాలని చట్టం చెబుతున్నప్పటికీ అధికారుల కుమ్మక్కుతో పెద్ద పెద్ద వృక్షాలు నేలమట్టం చేస్తూ అక్రమ కల్ప రవాణ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దాదాపుగా 4 చెట్ల నుండి 5 చెట్లు వరకు నరుకుతూ డీసీఎంలలో, ట్రాక్టర్లలో దర్జాగా లోడ్ చేసుకొని వెళుతున్నారు. ఇదేమిటి అని వ్యాపారులను స్థానికులు ప్రశ్నించగా ఫారెస్ట్ అధికారుల మామూలు ఇచ్చి నడిపిస్తున్నామని బదిలిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చెట్లు నరుకుతున్న, నరికేస్తున్న ఏజెంట్ల పైన, వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని చిన్నంబావి మండల స్థానికులు ఆరోపిస్తున్నారు.

# సమాజ సేవలో విఎన్ఆర్ ఫౌండేషన్!!

- పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

**సుల్తానాబాద్ మార్చి-14 నేషనలిస్ట్ వాయిస్**

సామాజిక సేవలో విఎన్ఆర్ ఫౌండేషన్ అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా విద్యార్థుల సౌకర్యార్థమై పరీక్ష కేంద్రాల వద్ద విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో అనేక అద్భుతాలు సృష్టిస్తున్నామని అంతేకాకుండా సామాజిక సేవతో పాటు పేదవారికి విఎన్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు ఎండ తీవ్రతలు అధికంగా ఉండడంతో విద్యార్థులను ఎండ దెబ్బకు గురి కాకుండా ఉండేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు కార్యక్రమంలో విఎన్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గోపతి సత్యం, బి. రవీందర్, వేముల కిరణ్, రామకృష్ణ, ఇక్బాల్ తదితరులున్నారు..




# ఘనంగా భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి దేవతల ప్రతిష్టాపన

**సుల్తానాబాద్ మార్చి-14 నేషనలిస్ట్ వాయిస్**



సుల్తానాబాద్ పట్టణంలోని ఎనిమిదవ వార్డు అశోక్ నగర్‌లో భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి దేవతల ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని దేవతల ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, గ్రామాల్లో బొడ్రాయి దేవతల ప్రతిష్టాపన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాలలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.భూలక్ష్మి, మహాలక్ష్మి దేవతల కృపతో పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో ఉండాలని కోరుకుంటూ, అందరికీ దేవతల ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. భక్తి భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, శ్రీగిరి శ్రీనివాస్, ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ చింతల రాజు, ఈర్ల శేఖర్ గంగపుత్ర సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

## జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి

**దండేపల్లి//మార్చ్-14(నేషనలిస్ట్ వాయిస్)**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు.. దండేపల్లి మండలంలోని తాళ్లపేటలో ముస్లిం సోదరులకు ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాసం విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హేమలత కంది సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ అడాయి కాంతారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నాక జంగు, మసీదు కమిటీ సదర్లు దావూద్ ఉస్మాన్ ఖాన్,ఉస్మాన్ ఖాన్ నాయబ్ సదర్ ఇమ్రాన్, సీనియర్ పాత్రికేయులు ముస్తఫా, షరీఫ్, ముస్లిం కమిటీ సభ్యులు ఖాదర్, సందాని, సల్లు, మన్సూర్, సాదిక్, హైదర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు....





# చిన్నంబావి మండల కేంద్రంలో ఉగాది పండుగ సందర్భంగా తాలుక స్థాయి కబడ్డీ పోటీలు

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల కేంద్రంలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని తాలూకా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క కబడ్డీ పోటీలో మొదటి విజేతకు నగదు బహుమతి 30,000 వేల రూపాయలు. ద్వితీయ విజేతకు నగదు బహుమతి 15000వేల రూపాయలు. ఆసక్తిగల కబడ్డీ క్రీడాకారులు తమ టీముల పేర్లను 14/3/2026, 15/03/2026 రోజు ఉదయం 9:00 గంటల నుండి నమోదు చేయించుకోగలరు. నమోదు చేసుకున్న టీమ్ కు ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించుకోవాలి. ఎంట్రీ ఫీజు చివరి తేదీ 16/3/2026, రోజు సాయంత్రం 5:00 గంటల లోపు చెల్లించుకోవాలి. సాయంత్రం 6 గంటలకు అదే రోజు డ్రా తీసి ప్రతి టీంకు సమాచారం ఇవ్వబడును. ఆటలు ప్రారంభ తేదీ 17/3/2026, రోజున చిన్నంబావి మండల కేంద్రంలోని ఉదయం 8:00 గంటలకు మొదటి కబడ్డీ ఆట ప్రారంభం అవుతుంది. ఫైనల్ మ్యాచ్ ఉగాది పండుగ రోజున ఉంటుంది. ప్రతి మ్యాచ్ కు బెస్ట్ రైడర్, బెస్ట్ క్యాచర్ షీల్డ్ ఉంటుంది. మరియు కబడ్డీ మ్యాన్ అఫ్ ది సిరీస్ ఉంటుంది. ఫీజు చెల్లించే టీములు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 1) తగరం ఉగ్ర నరసింహ 7075422618, 2) పరిమళ ప్రకాష్ 9052817433, 3) జింకల రమేష్ 9010099268, ఈ యొక్క నెంబర్లను సంప్రదించగలరు. నియమ నిబంధనలు 1) ప్రతి కబడ్డీ టీం సమయస్ఫూర్తిని పాటించాలి. సమయానికి రాని టీమును క్రాస్ చేయబడును. 2) ఆటలో తుది నిర్ణయం కబడ్డీ అంపైర్ ది. 3) క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిన టీమును మేనేజ్మెంట్ జోక్యం చేసుకొని టోర్నమెంట్ నుండి తొలగిస్తుంది. 4) ప్రతి టీము క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి సోదరా భావంతో కబడ్డీ ఆటను కొనసాగించాలి. 5) మీకు ఏమైనా సందేహాలు ఉంటే పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి పూర్తి సమాచారం తీసుకుని ప్రతి ఒక్కరు ఈ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ కూడా పాల్గొనే విధంగా ప్రయత్నం చేయగలరని మేనేజ్మెంట్ తరఫున కోరుచున్నాము.



# దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కొత్త పింఛన్లు మంజూరు చెయ్యాలి

### - బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి.

### - రెపాకుల వెంకన్న(ఆర్ వి)

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 14.**



తెలంగాణ రాష్ట్రంలో అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధాప్య,వితంతు, వికలాంగ,ఒంటరి మహిళల,గీత కార్మికులు కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటివరకు పెన్షన్స్ రాక ఎదురుచూస్తున్న పెద ప్రజలకు ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా అన్ని రకాల పింఛన్లు ఇప్పుడు ఇస్తున్న దానికంటే 2 వేలు పెంపుదల చేసి విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ బయ్యారం మండల ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న (ఆర్వి) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 28 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కొత్త పింఛన్లు విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఆర్ వి ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త పింఛన్లు మంజురి చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలి: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

### హుజూరాబాద్ నియోజకవర్గంలోని 244 మంది లబ్ధిదారుల జాబితా ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు వెల్లడి

### కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీని అమలు చేయాలని డిమాండ్

**హుజూరాబాద్, మార్చి 14 నేషనలిస్ట్ వాయిస్**

హుజూరాబాద్ నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మీ పథకం కింద ఇచ్చే లక్ష రూపాయల నగదుతో పాటు, ఎన్నికల హామీ ప్రకారం తులం బంగారం కూడా తక్షణమే అందజేయాలని స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన నియోజకవర్గవ్యాప్తంగా సిద్ధమైన 244 కళ్యాణ లక్ష్మీ ప్రపోజల్స్ వివరాలను వెల్లడించారు.

**మండలాల వారీగా లబ్ధిదారుల వివరాలు:**

హుజూరాబాద్ పట్టణం & మండలం: 95 కమలాపూర్ మండలం: 55 వీణవంక మండలం: 43 జమ్మికుంట పట్టణం & మండలం: 35 ఇల్లంతకుంట మండలం: 16మొత్తం: 244 మంది ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రైతులకు, మహిళలకు అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అందులో భాగంగా కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా ₹1,00,116 నగదుతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారని తెలిపారు. ప్రస్తుతం తాను పంపిస్తున్న 244 మంది లబ్ధిదారులకే కాకుండా, కొత్త ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు కళ్యాణ లక్ష్మీ పొందిన ప్రతి ఒక్కరికీ వెనక్కి వెళ్లి తులం బంగారం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి పేద కుటుంబాలను ఆదుకోవాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ప్రపోజల్స్‌ను వెంటనే ఆమోదించి నిధులు విడుదల చేయాలని అధికారులను కోరారు.



# ఘనంగా జనసేన పార్టీ13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వరంగల్, నేషనలిస్ట్ వాయిస్మార్చి 14,**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా జనసేన పార్టీ సభ్యులు గడ్డం రాకేష్ ఆధ్వర్యంలో భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ ముఖద్వారం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సీనియర్ నాయకులు డా॥ గోళ్ల రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రానున్న గ్రేటర్ వరంగల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని తెలియజేశారు,పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న వారికి అవకాశం కల్పించబోతుంది, ముందు ముందు జనసేన పార్టీలో పెద్దఎత్తున చేరికలు జరగబోతున్నాయని అని అన్నారు,పార్టీ సభ్యులు గడ్డం రాకేష్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాల్సిందిగా త్వరలో అన్ని డివిజన్ లో కమిటీలు వేసి భారీ సభను ఏర్పాటు చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులుముక్కా అభిలాష్, కొల్లూరి అనుదీప్,స్వర్గం హరిధర్, మేకల సురేష్ ,దినేష్,శివాజీ,కార్తీక్ దయాకర్,తదితరులు పాల్గొన్నారు.



# బయ్యారానికి చెందిన గౌడ ప్రజా ప్రతినిధులకు సన్మానం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 14.**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గౌడ ప్రజా ప్రతినిధులకు సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బయ్యారం గౌడ సామాజిక వర్గానికి చెందిన మూడో వార్డు సభ్యులు వల్లల కల్పన గౌడ్,ఐదవ వార్డు సభ్యులు కత్తి రమేష్ రాజా గౌడ్ లను ప్రముఖ హైకోర్టు న్యాయవాది నలమాస కృష్ణ చేతుల మీదుగా శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా కత్తి రమేష్ రాజా గౌడ్ మాట్లాడుతూ గౌడ సమాజానికి చెందిన ప్రజాప్రతినిధులను సన్మానించడం ఆనందదాయకమని అన్నారు.గౌడ సమాజం ఐక్యతతో ముందుకు సాగి రాజకీయ,సామాజిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు.బండి దీపక్ గౌడ్,గునిగంటి కమలాకర్ గౌడ్,చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్,బాలాగని నవీన్ గౌడ్,బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్,కుర్ర శ్రీనివాస్,సాయి పాల్గొన్నారు.



# 26వ వార్డును సందర్శించిన ఎమ్మెల్యే

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి టౌన్ 26 వార్డు టీచర్స్ కాలనీకి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘ రెడ్డి సందర్శించడం జరిగింది టీచర్స్ అసోసియేషన్ భవనానికి రూ. 8 లక్షల మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి కాలనీ వాసులు పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, రేషన్ షాపు ,అంగన్వాడీ కేంద్రం, సీసీ కెమెరాలు, అనుమతి లేకుండా నిర్మించిన మసీదు భవనం తొలగించుట పార్కు అభివృద్ధి, ఆట వస్తువులు ఏర్పాటు చేయడం పలు అంశాలపై ఇవ్వగా వారు సానుకూలంగా స్పందిస్తూ హామీ ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి .మాధవి ,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,26 వార్డు కౌన్సిలర్ ఏం విజయ్ కుమార్, కాలనీవాసులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు..



# ఘనంగా అంతర్జాతీయ గణిత దినోత్సవం

**దండేపల్లి మార్చ్-14(నేషనలిస్ట్ వాయిస్)**

ప్రాథమిక పాఠశాల గుడి రేవులో అంతర్జాతీయ గణిత దినోత్సవం (ప్రై దినోత్సవం) ను ఘనంగా నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయ గణత దినోత్సవం 2026 థీమ్ "గణితం మరియు ఆశ " యొక్క ప్రాముఖ్యతకు గణితం కూడా ప్రపంచంలోని అన్ని సంస్కృతుల్లో పంచుకునే మానవ సంపద అనే భావనను విద్యార్థులకు సవివరంగా వివరించడం జరిగింది. గణిత అభివృద్ధికి భారతీయులు, ప్రపంచ గణిత శాస్త్రవేత్తల కృషిని విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులు వివిధ గణిత నమూనాలు సృజనాత్మకంగా , ఆలోచనత్మకంగా తయారుచేసి ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బుచ్చన్న, ఉపాధ్యాయులు శ్యామల, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ధనలక్ష్మి, అంగన్వాడి టీచర్ లక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సరూప మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# నర్సరీలో మొక్కల పెంపకం జిల్లా కలెక్టర్ హేమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు

**నంగునూరు నేషనలిస్ట్ వాయిస్**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం నంగూనూరు మండలంలోని నర్మేట గ్రామంలో గల పల్లె ప్రకృతి వన నర్సరీలో మొక్కల పెంపకం ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ రోజు నర్సరీ నిర్వహణ పనులు, వీధి కుక్కల సర్వే మరియు వాక్సినేషన్ ప్రక్రియ గురించి ఆరా తీశారు. మునగ, గులాబీ, గన్నేరు, కానుగ, అడవి తంగేడు, మొక్కలను పరిశీలిస్తూ సహజ సిద్ధంగా లభించే ఎరువులను మాత్రమే వాడాలని మునగ మొక్కలను హాస్టల్, పాఠశాలలకు సప్లై చెయ్యాలని తెలిపారు. కానుగ మొక్కల పెంపకం పెంచాలని వీటి వలన వేసవిలో సైతం చల్లగా ఉంటుందని తెలిపారు. వేసవి కావున మొక్కలకు నీరు పెట్టాలని, నర్సరీలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, వచ్చే సీజన్ కు సంబంధించి సరిపడాలని మొక్కలు పెంచేందుకు మెటీరియల్ సమకూర్చుకోవాలని, గ్రామంలో పెట్టిన ప్రతి మొక్క బతకాలని పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బందిని ఆదేశించారు.



# 15న ఉస్తాద్ ప్రీరిలీజ్ వేడుకలు
# ఈవెంట్ బద్దలై పోవాలన్న హరీశ్ శంకర్

పవన్‌కల్యాణ్ అభిమానులకు మరో శుభవార్త. పవన్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రీ-రిలీజ్‌వేడుక ఖరారైంది. మార్చి 15న హైదరాబాద్ పోలీస్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 5గంటల నుంచి ఈవెంట్ మొదలవుతుందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. అలాగే దర్శకుడు హరీశ్ శంకర్ కూడా ఈ విషయాన్ని తెలియజేస్తూ 'ఈసారి ఈవెంట్ బద్దలైపోవాలి ఫ్రెండ్స్' అని పేర్కొన్నారు. ఇక శనివారం సాయంత్రం 'ఉస్తాద్' ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది. రాశీఖన్నా, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్న ఈ మూవీ మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'గబ్బర్ సింగ్' తర్వాత హరీశ్-పవన్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు ఉన్నాయి.




# డేట్స్ కుదరక దురంధర్ వదులుకున్నా
## సీనియర్ నటుడు అనిల్ కపూర్ వెల్లడి




ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'ధురంధర్ 2' రణ్‌వీర్ సింగ్ ప్రధానపాత్రలో ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో తాను అతిథి పాత్ర వదులుకోవాల్సి వచ్చిందని బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ సినిమాలో ఓ కీలక అతిథి పాత్ర కోసం ఆదిత్య నన్ను సంప్రదించారు. అందులో నటించాలని నేనూ కోరుకున్నా. కానీ, ఆ సమయంలో అప్పటికే మరో దర్శకుడికి డేట్స్ ఇచ్చేశాను. దీంతో 'ధురంధర్ 2'లో నటించలేకపోయాను. ఒకరికి ఇచ్చిన డేట్స్‌ను క్యాన్సిల్ చేసి.. మరో సినిమాను అంగీకరించడం సమంజసం కాదు. అందులో నటించే అవకాశం కోల్పోవడం నా దురదృష్టమే.. కానీ నా బాధ్యత ముందు ఇది చిన్న విషయం. నాకు వృత్తిపై ఉన్న నిబద్ధత, క్రమశిక్షణ వల్లే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను. చిత్రపరిశ్రమలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే కేవలం టాలెంట్ ఉంటే సరిపోదు. ఇచ్చిన మాట మీద నిలబడటం చాలా ముఖ్యం అని అనిల్ కపూర్ చెప్పారు. భవిష్యత్తులో ఆదిత్య సినిమాలో నటించే అవకాశం రావాలని కోరుకున్నారు. 'ధురంధర్' సూపర్ హిట్ కావడంతో దీని సీక్వెల్‌పై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ప్రీబుకింగ్స్‌లో ఈ చిత్రం హవా చూపిస్తోంది. ఇప్పటి వరకూ కేవలం పెయిడ్ ప్రీమియర్స్, అడ్వాన్స్ బుకింగ్స్‌లోనే రూ.27 కోట్లు వసూళ్లు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. ఇప్పటి వరకూ 5లక్షలకు పైగా టికెట్స్ సేల్ అయినట్లు తెలుస్తోంది. ఇంకా విడుదలకు సమయం ఉండడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా 9530 థియేటర్స్‌లో ఈ చిత్రం విడుదల కానుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే విడుదలై రికార్డులు బ్రేక్ చేయగా.. రెండో భాగాన్ని ఒకేసారి ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు.



# రాజ్ కుమార్ రావుతో కీర్తి సురేష్ జోడీ
## ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వంలో రఫ్తార్

బాలీవుడ్ విలక్షణ నటుడు రాజ్ కుమార్ రావు మరియు సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ తొలిసారిగా జతకట్టబోతున్నారు. వీరిద్దరి క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'రఫ్తార్'. ఇంటెన్స్ థ్రిల్లర్ డ్రామాగా రాబోతున్న ఈ ప్రాజెక్టును రాజ్ కుమార్ రావు భార్య, నటి పత్రలేఖ తన సొంత నిర్మాణ సంస్థ 'కాంపా ఫిల్మ్స్'పై అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ సమర్పణలో నిర్మించబోతుంది. విద్యా వ్యవస్థలోని చీకటి కోణాలు, కార్పొరేట్ పోటీ, సక్సెస్ కోసం ఆరాటపడే ఇద్దరు వ్యక్తుల మధ్య సాగే సంఘర్షణ నేపథ్యంలో ఈ సినిమా సాగనుంది. ముఖ్యంగా డబ్బు, అధికారం మనుషుల సంబంధాలను ఎలా మారుస్తాయనే అంశాన్ని దర్శకుడు ఆదిత్య నింబాల్కర్ ఈ థ్రిల్లర్‌లో చూపించబోతున్నారు. ఇక నేషనల్ అవార్డు గ్రహీతలైన రాజ్ కుమార్ రావు, కీర్తి సురేష్ కలిసి నటిస్తుండటంతో ఈ సినిమాపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు అనూరాగ్ ఠాకూర్, తాన్యా మణిక్తలా మరియు రజత్ కపూర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో 'సెక్టార్ 36'తో మెప్పించిన ఆదిత్య నింబాల్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో కథనం చాలా ఉత్కంఠభరితంగా ఉంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ భారీ చిత్రాన్ని జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

# దురంధర్ మూవీ టేకింగ్ సూపర్బ్
## అందుకేనేమో ఆదిత్యధర్‌పై అందరికీ అసూయ
## రామ్‌గోపాల్ వర్మ సంచలన కామెంట్స్



సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తన కామెంట్స్‌తో హాట్ టాపిక్‌గా మారారు. బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను ప్రశంసిస్తూనే, ఆయనపై ఇండస్ట్రీ అసూయ చూపిస్తుందంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఆదిత్య ధర్ తెరకెక్కించిన 'ధురంధర్' సినిమా చూసిన తర్వాత తనకు ఆయనపై భారీ అభిమానం పెరిగిందని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఆ చిత్రంలోని మేకింగ్, టేకింగ్ తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఆదిత్య ధర్ తన ప్రత్యేక శైలితో సినిమా మేకింగ్‌ను పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్లారని వర్మ ప్రశంసించారు. అయితే ఇదే సమయంలో పరిశ్రమలో ఆయనపై అసూయ కూడా పెరుగుతోందని వర్మ వ్యాఖ్యానించారు. ఆదిత్య ధర్ తీసుకొచ్చిన కొత్త తరహా మేకింగ్ వల్ల పలు భారీ యాక్షన్ చిత్రాల టీమ్‌లు తమ సినిమాల షూటింగ్‌లను ఆపేసి రీ-షూటింగ్ చేయాల్సి వస్తోందని చెప్పారు. దీంతో కొందరు నిర్మాతలు నష్టపోతున్నారని, అందుకే ఆదిత్య ధర్ ,ఆయన భార్య యామీ గౌతమ్ పతనం కోసం కొందరు వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో కూడా విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి.

దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు 'లేడీ సూపర్ స్టార్'గా వెలుగొందిన అనుష్క శెట్టి వివాహ వార్తలు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఆమె పెళ్లిపై అనేక ఊహాగానాలు వచ్చినప్పటికీ, ఈసారి మాత్రం ఆమె త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. 44 ఏళ్ల అనుష్క ఈ ఏడాది పెళ్లి పీటలు ఎక్కేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వరుడు ఆమె కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన బెంగళూరుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త అని, ఇది పూర్తిగా పెద్దలు కుదిర్చిన సంబంధమని సమాచారం. ఇప్పటికే ఇరు కుటుంబాల మధ్య చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చాలా కాలంగా అనుష్క పేరు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిపి వినిపిస్తున్న ప్పటికీ, వారిద్దరూ కేవలం ప్రాణ స్నేహితులమని పలుమార్లు స్పష్టం చేశారు. తాజా పరిణామాలతో ఈ రూమర్లకు చెక్ పడే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు, అనుష్క గత చిత్రం 'ఘాటి' ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆమె ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె కేవలం మలయాళ చిత్రం 'కథనార్' షూటింగ్‌లో మాత్రమే పాల్గొంటున్నారు. ఈ సినిమా పనులు పూర్తయిన వెంటనే ఆమె వివాహం చేసుకునే ఛాన్స్ ఉందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.




# మరోమారు అనుష్క పెళ్లి వార్తలు
## పెళ్లి పీటలు ఎక్కనుందంటూ సోషల్ మీడియాలో హల్‌చల్

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656